# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020. (T.S.) INDIA. Ph.: 040-27624030/31, 29704032

# దెబోరా స్వరం

సంపుటి : 12 సంచిక : 2 | మార్చి - ఏప్రిల్ 2019 | విడి ప్రతి వెల రూ. 5/-


## పునరుత్థానమును జీవమును నేనే – యోహాను 11:25



జాయ్ చెరియన్

**సంపాదకురాలి కలమునుండి...**

'దెబోరాస్వరం' పాఠకులకందరికి క్రీస్తు నామములో పునరుత్థాన శుభములు.

**"అందుకు యేసు – పునరుత్థానమును జీవమును నేనే; నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును; బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు."**

– యోహాను 11:25,26

ప్రభువుయొక్క పునరుత్థానమును ధ్యానించడము విశ్వాసులమైన మనకు బలము, శక్తి, జీవము. ఆయనే పునరుత్థానమును జీవమునైయున్నాడు.

**"విశ్రాంతిదినము గడచిపోగానే మగ్దలేనే మరియయు యాకోబు తల్లియైన మరియయు సలోమేయు వచ్చి, ఆయనకు పూయవలెనని సుగంధద్రవ్యములు కొనిరి. వారు ఆదివారమున పెందలకడ (లేచి, బయలుదేరి) సూర్యోదయమైనప్పుడు సమాధియొద్దకు వచ్చుచుండగా, – సమాధి ద్వారమునుండి మనకొరకు ఆ రాయి యెవడు పొర్లించునని ఒకరితో ఒకరు చెప్పుకొనుచుండిరి. వారు వచ్చి కన్నులెత్తిచూడగా, రాయి పొర్లింపబడి యుండుట చూచిరి. ఆ రాయి యెంతో పెద్దది. అప్పుడు వారు సమాధిలో ప్రవేశించి, తెల్లని నిలువుటంగీ ధరించుకొనియున్న యొక పడుచువాడు కుడివైపున కూర్చుండుట చూచి మిగుల కలవరపడిరి. అందుకతడు – కలవరపడకుడి సిలువ వేయబడిన నజరేయుడగు యేసును మీరు వెదకుచున్నారు; ఆయన లేచియున్నాడు, ఇక్కడలేడు;"**

– మార్కు 16:1–6

ప్రభువు సిలువమరణము తరువాత మూడవరోజున పునరుత్థానుడ నౌతానని సెలవిచ్చాడు. ఆలాగుననే ఆయన లేచియున్నాడు. కావలివారు, సమాధి, ముద్రింపబడిన పెద్దరాయి, ఏదికూడ ఆయన పునరుత్థానమును ఆపలేకపోయాయి. యేసుక్రీస్తు సర్వలోక పాపపరిహారార్థము సిలువలో మరణించి మానవాళికి రక్షణ, విమోచనను అనుగ్రహిస్తే; ఆయన పునరుత్థానము విశ్వాసికి జయమును, నిరీక్షణను అనుగ్రహించింది.

ప్రభువుయొక్క దేహమునకు సుగంధద్రవ్యములు పూయవలెనని మగ్దలేనే మరియయు, యాకోబు తల్లియైన మరియయు, సలోమేయు విశ్రాంతి దినమున పెందలకడనే లేచి సమాధియొద్దకు వచ్చారు – సమాధి రాయిచేత భద్రముగా ముద్రింపబడియుంది. ఆ రాయి మాకొరకు ఎవరు పొర్లిస్తారని అనుకున్నారు. వారు స్త్రీలు కనుక ఆ రాయిని పొర్లించలేరు. అక్కడ కావలివారుకూడ ఉంటారు. ఏలాగు ప్రభువు దేహమునకు సుగంధద్రవ్యములు పూయగలమని వారి హృదయములో సందేహముంది. వారు ఆలోచిస్తు సమాధి దగ్గరకు రాగానే ఆ పెద్దరాయి పొర్లింపబడి యుంది. హల్లెలూయ! దేవునికి స్తోత్రము! ఆ రాయి దానంతట అదే పొర్లింది. అదే పునరుత్థానశక్తి. యేసు ప్రభువు పునరుత్థానుడయ్యాడు. ఇప్పటికీ ఆయనను ఉంచిన సమాధి ఖాళీగానే ఉంది. ఆయన సమాధిని గెలిచాడు, బండను గెలిచాడు; కావలివారిని, ముద్రను గెలిచాడు. ఆయన పునరుత్థాన మహిమశరీరమును ఇవేవి అడ్డగించలేకపోయాయి. ఆయన సజీవుడైయున్నాడు. ఆయన అక్కడ లేడు. ఖాళీ సమాధి మాత్రమే ఉంది. ఆయన పునరుత్థానమును జీవమునై యున్నాడు.

ఒక ఉదయకాలము 3 గంటల సమయములో నేనొక దర్శనము చూశాను, ఒక స్వరము విన్నాను. ప్రభువంటున్నాడు – పునరుత్థాన బలముతో నేను నీ సంఘమును నింపబోతున్నాను. వచ్చే ప్రతి బిడ్డ జీవితములో ఎలాంటి సమస్యలున్నను అవి పొర్లింపబడతాయి. ప్రతి ఒక్కరిని పునరుత్థానశక్తితో నింపబోతున్నాను అనే మాటలు విన్నాను. దేవునికి స్తోత్రము! ప్రతి కుటుంబములో బండలాంటి సమస్యలుంటాయి. ఈ బండను మాకొరకు ఎవరు పొర్లిస్తారనే సందేహము కలిగియుంటారు. భయపడకండి, ఈ నామమెత్తి ప్రార్థన చేసినప్పుడు పునరుత్థానుడైన ప్రభువు తన శక్తిచేత సమస్యలనే బండలను తొలగిస్తాడు.

ప్రభువు పునరుత్థానుడైన తరువాత 40 రోజులు అనేకులకు ప్రత్యక్షమయ్యాడు. శిష్యులకు తన్ను తాను ప్రత్యక్షపరచుకున్నాడు. వారిలోని భయమును, పిరికితనమును, అవిశ్వాసమును చెదరగొట్టాడు. పిరికివారిని

ధైర్యవంతులుగా, అవిశ్వాసులను విశ్వాసులుగా, బలహీనులను బలవంతులుగా మార్చాడు. పరిశుద్ధాత్మను వారిమీద ఊది - మీరు పరిశుద్ధాత్మను పొంది సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించమని ఆదేశించాడు. వారిని అపొస్తలత్వమునకు పిలిచి, పరిశుద్ధాత్మను కుమ్మరించాడు. శిష్యులు తమ ప్రాణములు సహితము లెక్క చేయకుండ అంతమువరకు సిలువను మోస్తు సిలువనుగూర్చిన వార్తను చాటించారు. పునరుత్థాన బలముతో ప్రభువుకొరకు హతసాక్షులయ్యారు.

ప్రభువు - తనను సిలువ మరణమునకు అప్పగిస్తారని, అయినను మూడవరోజున నేను తిరిగి లేస్తానని ముందే చెప్పాడు. నేను జీవించు చున్నాను కనుక మీరును జీవిస్తారని చెప్పాడు.

**"నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు."**

- యోహాను 14:19

ఆయన చనిపోయి మరణమును జయించి పునరుత్థానుడయ్యాడు. ఆయన సజీవుడు. సజీవుడైన దేవుని మనము ఆరాధిస్తున్నాము. సజీవుడైన వానిని మృతులలో ఎందుకు వెదకుచున్నారు? ఆయన ఇక్కడ లేడు. ఆయన లేచియున్నాడని ఆ స్త్రీలతో చెప్పారు.

**"వారు భయపడి ముఖములను నేల మోపియుండగా వీరు - సజీవుడైన వానిని మీ రెందుకు మృతులలో వెదకుచున్నారు? ఆయన ఇక్కడలేడు, ఆయన లేచియున్నాడు;"** - లూకా 24:5,6

ఏ సంఘములో అయితే జీవముగల ఆరాధన జరుగుతుందో అక్కడ పునరుత్థానుడైన ప్రభువు ఆత్మరూపిగా సంచరిస్తాడు. జీవముగల ఆరాధనను వదిలి మృతులలో ప్రభువును ఆరాధించలేవు. ఏ జీవము, చలనము లేని ఆరాధనలో నీవు ఉండలేవు. సజీవుడైన ప్రభువును ఆత్మతో, సత్యముతో ఆరాధించే సంఘములలో ఆయన సంచరిస్తాడు. అక్కడ ఆత్మకార్యములు జరుగుతాయి. ఎందుకంటే ఆయన సజీవుడైయున్నాడు. **'పునరుత్థానమును జీవమును నేనే'** అని ప్రభువు తానే స్వయముగా పలికాడు.

యేసు ప్రభువు - తాను ప్రేమించిన లాజరు రోగిగా ఉన్నాడని తెలిసినప్పుడు వెళ్లలేదు, మరణించాడని తెలిసినప్పుడు వెళ్లలేదు, లాజరును సమాధిచేసిన నాలుగురోజుల తరువాత బేతనియకు వెళతాడు. అప్పుడు లాజరు సహోదరియైన మార్త యేసుప్రభువుతో - 'ప్రభువా, నీవిక్కడ ఉండినయెడల నా సహోదరుడు చావకుండును' అంటే ప్రభువు మార్తతో - నీ సహోదరుడు మరల లేస్తాడని చెప్పినప్పుడు మార్త - అంత్యదినమున పునరుత్థానమందు లేస్తాడని నాకు తెలుసు అంటుంది. అప్పుడు ప్రభువు **- పునరుత్థానమును జీవమును నేనే,** నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును, బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు. ఈ మాట నమ్ముచున్నావా? అని ఆమెను అడుగుతాడు. నీవు నమ్మితే దేవుని మహిమను చూతువని చెబుతాడు.

చనిపోయి సమాధి చేయబడిన నాలుగు రోజుల తర్వాత ప్రభువు ఒక్కమాటతో 'లాజరూ, బయటికి రమ్మని' చెప్పగానే లాజరు సజీవుడై సమాధిలోనుండి వెలుపలికి వచ్చాడు. ఆయన పునరుత్థానశక్తి చనిపోయిన వారిని బ్రదికిస్తుంది. **పునరుత్థానమును, జీవమును ఆయనే.** (వాక్యభాగము: యోహాను సువార్త 11వ అధ్యాయము)

నీ కుటుంబములో పాపములతో, అపరాధములతో చచ్చినవారుంటే నీవు ఈ నామముతో స్తుతించి ప్రార్థించు. అట్టి వారిని క్రీస్తుతోకూడ బ్రదికిస్తాడు. కొండలాంటి బండలాంటి హృదయముగల కఠినులు ఉంటే ఆయన పునరుత్థాన బలము వారిని మార్చివేస్తుంది. నీ కుటుంబములో కఠిన సమస్యలుంటే ఈ నామముతో ప్రార్థించు. నీవు భయపడకు. పునరుత్థానము జీవమైయున్న ప్రభువు నీ సమస్యలు తీర్చి విడుదల నిస్తాడు. ప్రతి సమస్యకు జవాబు యేసే. ఆయనే నీ పరిహారి. ఆయన పునరుత్థాన మహిమ ముందు బండ, కావలివారు, ముద్ర నిలువలేకపోయాయి. నీ సమస్యలెంత? విశ్వాసముతో ప్రార్థించు. కొండను పొట్టుగా చేసినట్లు ఆయన నీ సమస్యలను తీరుస్తాడు. భర్త మారుమనస్సుకొరకు, కుమారుల మారుమనస్సుకొరకు ప్రార్థిస్తున్నావా? చచ్చిన లాజరును ఒక్క మాటతో లేపిన ప్రభువు అపరాధములతో పాపములతో చచ్చినవారినికూడ ఒక్కమాటతో లేపగలడు. ప్రభువా, **"పునరుత్థానము, జీవము నేనే"** అని సెలవిచ్చావు. అపరాధములతో, పాపములతో చనిపోయిన నా ఇంటివారిని క్రీస్తుతోకూడ బ్రదికించు తండ్రీ అని ప్రార్థిస్తే తప్పకుండ నీవారందరు రక్షింపబడతారు. పునరుత్థానుడైన యేసు నీకు చాలినవాడు. నీవు ఎదుర్కొనే ఎటువంటి సమస్యనైనా ఆయన పరిష్కరిస్తాడు. దేవునికి స్తోత్రము! హల్లెలూయా!

❀

## దయచేసి గమనించండి

UPF Ph. 040-27624030
27624031, 29704032

"యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్" పరిచర్యలకు మీరు పంపదలచిన విరాళాలను
చెక్ ద్వారా, డి.డి. ద్వారా మరియు ఆన్‌లైన్ బ్యాంకు ద్వారా మాకు పంపగలరు.
**యు.పి.ఎఫ్. ఆఫీసులో స్వైపింగ్ మిషన్ అందుబాటులో ఉంది.**
మీరు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దేవుని సేవలో తోడ్పడగలరు.
బ్యాంకు మరియు ఖాతా వివరాలు :

**United Peoples Fellowship, Current a/c no. 133911100000946 Andhra Bank, Ramnagar.**
**IFSC Code ANDB0001339** ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ **ANDB0001339**

ఆన్‌లైన్ ద్వారా విరాళము పంపేవారు పంపిన తేది, పూర్తి పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ తెలియపరచగలరు.

# దేవుని సహస్రనామములు

గత సంచిక తరువాయి...

## 288. ప్రభువులకు ప్రభువు - 1 తిమోతి 6:15

**"ఆ సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్నాడు."** - 1 తిమోతి 6:15

ప్రభువు అంటే అన్నిటిమీద ప్రభుత్వము చేయువాడని అర్థము. ప్రభువులకు ప్రభువు అంటే సమస్తముమీద ఆధిపత్యము కలవాడని, సమస్తముమీద అధికారము కలిగినవాడని అర్థము. ఆయన అన్నిటిమీద రాజ్యపరిపాలన చేయువాడు.

**"యెహోవా ఆకాశమందు తన సింహాసనమును స్థిరపరచియున్నాడు. ఆయన అన్నిటిమీద రాజ్యపరిపాలన చేయుచున్నాడు."** - కీర్తనలు 103:19

నీ ఉద్యోగము, ప్రమోషన్, పిల్లల చదువు, వివాహ సంబంధములు, ఇట్లు కట్టుకొనే విషయము, నీవు ఎలాంటి సమస్య ఎదుర్కొంటున్నా భయపడే అవసరము లేదు. ఆయన ప్రభువులకు ప్రభువు. అన్నిటిమీద అధికారము కలిగినవాడు. నీవు ఆయన సన్నిధిలో మోకరించి ప్రార్థించినప్పుడు నీ సమస్యలకు తగిన పరిష్కారము లభిస్తుంది. ఎంతో దూరములో ఉన్న వ్యక్తికొరకు నీవు ప్రార్థన చేసినా దేవుడు ప్రార్థన విని ఆ వ్యక్తికి సహాయము చేయగలడు. ఆయన సర్వవ్యాప్తి. సర్వభూమికి మహారాజు. ఆయన కనుదృష్టి లోకమందంతటా సంచారము చేస్తుంది. తనయందు భయభక్తులు కలిగి యథార్థ హృదయము కలవారిని దేవుడు బలపరుస్తాడు.

దేవుని సేవకులంటే, దేవుని సేవ చేయడము అంటే కొందరు చాలా చులకనగా చూస్తారు. కొందరు దేవుని సేవ చేసేవారికికూడ తెలియదు వారెంత గొప్ప దేవుని సేవిస్తున్నారో. మహోన్నతుడైన దేవుని సేవకులుగా ఉండటము స్వల్ప విషయము కాదు. ఆయన రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు.

ఒక యౌవనస్థుని ఏమి చేస్తున్నావని అడిగితే దేవుని సేవ చేస్తున్నానన్నాడు. ఏమి ఉద్యోగము దొరకలేదు అందుకే దేవుని సేవ చేస్తున్నాను అన్నాడు. ఏ ఉద్యోగము దొరకనందుకు దేవుని సేవించడము కాదు. ఉన్న ఉద్యోగముకూడ వదిలి దేవుని సేవ చేయాలి. ఆయనను సేవించేవారికి ఆయన ఏమీ తక్కువచేయడు. ఆయనను ఘనపరచేవారిని తప్పకుండ ఆయన ఘనపరుస్తాడు. దేవుని సేవించడము ఘనముగా ఎంచాలి. ఆయన రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు. సేవలో ఎలాంటి పనిచేసినా దేవుడు లెక్కిస్తాడు. మందిరము శుభ్రపరచినా, సేవకులకు వారి పనులలో సహకరించినా దేవుడు దానిని లక్ష్యపెడతాడు. ఆయన అన్యాయస్థుడు కాదు. సేవలో ఏ చిన్న పని చేసి సహకరించినా దేవుడు దానిని లెక్కలోకి తీసికుంటాడు. మనము మనుష్యులను సంతోష పెట్టడానికి చేయడము లేదు కాని రాజుల రాజు ప్రభువుల ప్రభువుకొరకు చేస్తున్నామని గ్రహించాలి.

నేను బ్యాంక్ ఉద్యోగము వదిలి వి.ఆర్.ఎస్. తీసికున్నప్పుడు అందరూ నన్ను నిరాశపరచారు. బ్యాంక్ ఉద్యోగమంటే ఏమనుకున్నావు. పెద్ద మొత్తము జీతము వదిలి పెట్టుకుంటే ఇల్లు ఎలా గడుస్తుంది? పిల్లల చదువులు ఏలాగు? సేవ ఎలా జరుగుతుంది? అని బెదిరించారు. కాని నేను ఇసుమంతకూడ భయపడలేదు. నన్ను పిలిచిన దేవుడు నమ్మదగినవాడని నాకు తెలుసు. బ్యాంక్ ఉద్యోగము, దాని అధికారము పరిమితమైంది. కాని నేను సేవించే దేవుడు రాజులకు రాజు. ప్రభువులకు ప్రభువు శ్రీమంతుడు. ఆయన నాకేదైనా కొదువ చేస్తాడా? ప్రతివాని జీతము ఆయన యొద్దనే ఉంది. నేనేదో పెద్ద మొత్తము నష్టపోతానని అందరూ భయపెట్టారు. కాని నేను ఉద్యోగము చేసినప్పటికంటే ఎక్కువగా ఎన్నో రెట్లు, దేవుడు నన్ను అత్యధికముగా ఆశీర్వదించాడు. ఎప్పుడైతే నన్ను నేను సంపూర్ణముగా పూర్తికాలసేవకు సమర్పించుకున్నానో అప్పటినుండి నా సేవా సరిహద్దులు దేవుడు విశాలపరచాడు. యు.పి.ఎఫ్. లో ఇప్పుడు ఎంతో మంది ఆఫీస్ స్టాఫ్ ఉన్నారు. దేవుడు నన్ను అద్భుతముగా నడిపిస్తున్నాడు. దేవునిలో ఆనందిస్తు విశ్వాసముతో ముందుకు సాగిపోతున్నాను. రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు ఈ నామములతో స్తుతించినప్పుడు మీలో ఉన్న భయము, అనుమానము పారిపోవాలి. దేవుడెంత గొప్పవాడో, ఆయన అధికారము ఏమిటో ఆయన శక్తిసామర్థ్యములు తెలిసికొని గ్రహించినప్పుడు నీలో విశ్వాసము పెరిగిపోవాలి. నీ ఆలోచన విధానము మారిపోవాలి. చిన్న చిన్న బుద్ధులు వీడి, నీ ఆలోచన దృక్పథమును విశాలపరచుకోవాలి, గొప్ప దేవుడు మనకుంటే ఇక దిగులెందుకు?

ఒక సహోదరుడు ఫోన్ చేసి ఏడుస్తున్నాడు. నేను ఒంటరివాడిని. నాకెవరూ లేరని. నేను ఆ సహోదరునితో నీవు ఒంటరివాడవు కాదు. దేవుడు నీకు తోడుగా ఉన్నాడు. గొప్ప దేవుడు రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు నీకు తోడుగా ఉంటే నీవెందుకు ఒంటరివాడవు అవుతావు అని ధైర్యము చెప్పి ఆదరించాను. ప్రభువులకు ప్రభువు దినదినము నిన్ను అద్భుతముగా నడిపిస్తాడు. ఆయన సర్వాధికారి. సకలజనులకు ప్రభువు. నీవు నమ్ముకొని ఆరాధించే దేవుడు ఎంత గొప్పవాడో తెలిసికోవాలి. అప్పుడు నీకేమీ కొదువగా ఉండదు. సింహపు పిల్లలైనా లేమిగలవై ఆకలిగొంటాయి గాని యెహోవాను ఆశ్రయించేవారికి ఏమేలు కొదువైయుండదు. ఎందుకంటే నీవు ఆత్మలో వర్థిల్లుచున్నప్రకారము అన్ని విషయములలో సౌఖ్యముగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు.

## 289. అద్వితీయుడు - 1 తిమోతి 6:15

**"శ్రీమంతుడును అద్వితీయుడునగు సర్వాధిపతి యుక్తకాలముల యందు ఆ ప్రత్యక్షతను కనుపరచును. ఆ సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్నాడు."** - 1 తిమోతి 6:15

అద్వితీయుడు అంటే ద్వితీయుడు లేనివాడని అర్థము. ఆయన ఒక్కడే అద్వితీయుడు. ఆయనను పోలిన వారెవరును లేరు. ఆయనే ఆది అంతమునై యున్నాడు. ఆయనే అల్ఫా ఓమేగా అయి యున్నాడు. ఆయనకు ప్రతిగా వేరెవరును లేరు. ఆయన తప్ప వేరొక ఆశ్రయము లేదు.

ఈలోక రీతిగా ఉండే అధికారులకు ప్రతిగా వేరొకరిని నియమిస్తారు. ఒకే అధికారమును, బాధ్యతలను ఇద్దరు ముగ్గురు అధికారులకు అప్పగిస్తారు. ఏ కారణము చేతనైనా ఎవరైనా రానప్పుడు వేరొకరు ఆ బాధ్యతలు నిర్వహిస్తారు. కాని యేసుప్రభువు అలాంటివాడు కాదు. ఆయన అద్వితీయుడు. నేనే దేవుడను నేను తప్ప వేరొక దేవుడు లేడని ఖండితముగా చెపుతున్నాడు.

**'అద్వితీయుడు'** అనే నామము ధ్యానించినప్పుడు దేవునికి మొట్టమొదటి ప్రాధాన్యత ఇవ్వాలనే జ్ఞానము పొందాలి. ఈ జ్ఞానము లేకనే చాలామందిని దరిద్రము వెంటాడుతుంది. దేవుని ఏవిధముగా ఘనపరచాలో

వారికి తెలియదు. దేవునిపై ఆధారపడకుండ స్వబుద్ధిని ఆధారము చేసికుంటారు కనుక వారు చేసే ప్రయత్నాలన్నీ విఫలమవుతాయి. ఒక రోజు మధ్యాహ్నము 3 గంటల ప్రాంతములో శంషాబాదు నుండి ఒక సహోదరి నన్ను కలవాలని వచ్చింది. ఆ బిడ్డకు దాదాపు 23 సం॥ల వయస్సు ఉంటుంది. నన్ను చూడగానే నా పాదములమీద వాలిపోయి ఏడుస్తుంది. ఆ బిడ్డ నాతో ఏమీ చెప్పకముందే పరిశుద్ధాత్ముడు నాకు బయల్పరుస్తున్నాడు. ఆ బిడ్డ నమ్ముకున్నవారందరు ఆ బిడ్డను మోసము చేశారని. ఆ బిడ్డ జీవితములో ఎంతో విసికి వేసారి పోయిందని తెలియజేశాడు. ఆ బిడ్డను నా ఒడిలోకి తీసికొని చాలా సేపు ఆదరించాను. ఓదార్చాను. ఆ బిడ్డ ఎలాంటి పాపములో ఉందో ఆ బిడ్డ ఏ స్థితిలో ఉందో పరిశుద్ధాత్ముడు నాకు బయల్పరచిన సత్యములను ఆ బిడ్డతో చెప్పాను. ఆ బిడ్డ ఏడుస్తు అంతా ఒప్పుకుంది. అమ్మా, నేను పుట్టు క్రైస్తవురాలిని. కాని ఏనాడు దేవునికి మొదటి స్థానము ఇవ్వలేదు. దేవుని ఘనపరచలేదు. ఒక వ్యక్తిని ప్రేమించి తల్లిదండ్రులకు చెప్పకుండ ఆ వ్యక్తితో వెళ్లిపోయాను. కొద్ది రోజులు ప్రేమగానే ఉన్నాడు. 6 నెలల గర్భవతిగా ఉన్నప్పుడు చెప్పకుండ వదిలి వెళ్ళిపోయాడు. అమ్మా నాన్నల దగ్గరికి వెళ్లడానికి మనసు ఒప్ప లేదు. తిండికి, ఇతర అవసరములకొరకు ఎంతో ఇబ్బంది పడ్డాను. ఎన్నో అవస్థలు పడ్డాను. అటువంటి స్థితిలో వేరొక పురుషుడు సహాయము చేస్తానని మోసపు మాటలు చెప్పి కొద్దికాలమునకు వదిలిపోయాడు. ఇలాగు అనేకమంది పురుషులు నా వెంటబడి నా జీవితమును పతనము చేశారు. అందరు నా శరీరమును వాడుకున్నారు కాని ఎవరూ నన్ను ఉద్ధరించలేదు. నాకు కొన్ని నెలల క్రిందట గుండె ఆపరేషన్ అయింది. నాకు జీవితము మీద ఆశలేదు. చనిపోవాలని ఉంది అంటు ఏడుస్తుంది. ఆ బిడ్డను చూస్తే శారీరకముగా ఎంతో బలహీనముగా దయనీయమైన స్థితిలో ఉంది. శ్వాస తీసికోవడానికికూడ కష్టపడుతుంది. ఆ బిడ్డను చాలాసేపు ఆదరించి ఓదార్చాను. ధైర్యపరచాను. నీలాంటి వారికొరకే యేసుప్రభువు ఈ లోకానికి వచ్చాడు. పాపివైన నిన్ను ఆయన కనికరిస్తాడు. ఆయన నశించినదానిని వెదకి రక్షిస్తాడు. ఆయన ఎలాంటి పాపినైనా నా దగ్గరకు రమ్మని పిలిచాడు కాని పొమ్మనలేదు. నీవు పశ్చాత్తాపముతో దేవునికి మొఱ్ఱపెడితే ఆయన నీ పాపాలన్నీ క్షమిస్తాడు. నీకు జీవము సమృద్ధియైన జీవము అనుగ్రహిస్తాడని చెప్పి పంపించాను. ఈ సంఘటన ఎందుకు వివరించానంటే చాలా మంది యౌవనబిడ్డలు మంచి కుటుంబములలో పుట్టి ప్రేమ అనే వ్యామోహములో పడి జీవితము పతనము చేసికుంటున్నారు. కష్టాలు కొని తెచ్చుకుంటున్నారు. మనము దేవునికి ప్రాధాన్యత ఇవ్వకుండ మన హృదయములో దేవునికి చోటియ్యకుంటే భ్రష్టమైన మనస్సుకు, చేయరాని కార్యములు చేయడానికి దేవుడు నిన్ను అప్పగిస్తాడు. నీవు మోసములో పడిపోతావు. చిక్కు సమస్యలలో ఇరుక్కుంటావు. ఇక పైకి లేవలేని పాపపు ఊబిలో చిక్కుకుంటారు. కాబట్టి యౌవనస్థులే కాదు తల్లిదండ్రులు పెద్దవారు జ్ఞానము నేర్చుకోవాలి. ఒక తెలివిలేని తల్లి ఆమె కుమార్తె చురుకుగా యూత్ మీటింగ్‌లో పాల్గొంటే గద్దించింది. నీవు అప్పుడే ముసలిదానివి అయిపోయావా? గుడి గుడి అంటూ చర్చికి వెళుతున్నావు. అప్పుడే బైబిల్ పట్టుకున్నావని తిట్టింది. చర్చికి రావడము వాక్యము వినడము పాటలు పాడి దేవునిలో ఆనందించడము ఈ తెలివిలేని తల్లికి ముసలితనముగా కన్పిస్తుంది. టి.వి. చూస్తూ, వ్యర్థముగా ముచ్చట్లతో కాలయాపన చేస్తే సంతోషమా? ఎంత బుద్ధిలేని తల్లి. నేను ఆ తల్లిని పిలిపించి బాగా గద్దించాను. నీ కుమార్తె భక్తిగల యౌవనస్థురాలు అయినందుకు దేవుని స్తుతించే జ్ఞానము లేదు. ఈ లోకాకర్షణలలో పడి ఎంతో మంది యౌవనస్థులు నశిస్తుంటే నీ కుమార్తె యూత్ మీటింగ్‌కు చర్చికి వస్తే గద్దిస్తావా? అంటూ కోపగించాను.

ఆయనే అద్వితీయుడు. గొప్పదేవుడు. ఆయనే పూజనీయుడు. ఆరాధనకు యోగ్యుడు. ఆయన తప్ప ఇంకొక దేవుడు నీకుండకూడదు. ఆయనను ఆరాధిస్తే ఎన్నో ఆశీర్వాదములు. ఈ అద్వితీయ దేవుని ఆరాధించడానికే ఆలయమునకు వస్తున్నాము. ఆయనను ఆరాధించడానికి సాకులు చెప్పకూడదు. చుట్టాలు వచ్చారని, పంపులో నీళ్లు వస్తున్నాయని అద్వితీయ దేవుని ఆరాధించడానికి వెనుకకు పోకూడదు. ఆయనను ఆరాధించేవారు ఆత్మతో సత్యముతో ఆరాధించాలి. ఆయనను నీ పూర్ణహృదయముతో పూర్ణాత్మతో పూర్ణవివేకముతో నిండు మనస్సుతో ఆరాధించాలి.

కొందరు మనుష్యులను ఆరాధిస్తారు. కొందరు దేవునికంటే ఎక్కువగా నన్ను ఆరాధించాలని ప్రయత్నిస్తారు. వెంటనే నేను వారిని ప్రేమతో హెచ్చరిస్తాను. ఆరాధనకు దేవుడు మాత్రమే యోగ్యుడని చెపుతాను. నేను మనిషిని, ఆయన వాడుకొనే పాత్రను మాత్రమే. ఆయనే ఆరాధనకు యోగ్యుడు. నేను ఈ రోజుంటాను. రేపు ఉంటానో ఉండనో తెలియదు. కాని నిత్యుడగు దేవుడు ఆయనే అద్వితీయుడు. ఆయననే ఆరాధించాలి. ఆయనే పూజనీయుడు. స్తుతికి పాత్రుడు ఆరాధనకు యోగ్యుడు.

## 290. సర్వాధిపతి

– 1 తిమోతి 6:15

**"శ్రీమంతుడును అద్వితీయుడునగు సర్వాధిపతి యుక్తకాలముల యందు ఆ ప్రత్యక్షతను కనుపరచును".** – 1 తిమోతి 6:15

**'సర్వాధిపతి'** అంటే ఆయనకు అన్నిటిమీద ఆధిపత్యము ఉండి సమస్తము ఆయన స్వాధీనములోనే ఉంది. ఈ లోకములో ఆయనను మించిన అధికారము ఇంకెవరికీ లేదు.

దేవుని బిడ్డలు వారి జీవితము, వారి తలంపులు, వారి నడత మనోభావములు సమస్తమును ప్రభువుకు సమర్పించుకుంటారు. వారు ప్రభువుయొక్క ఆధిపత్యమునకు ఆయన చిత్తమునకు సంపూర్ణముగా సమర్పించుకుంటారు. ఎప్పుడైతే సర్వాధిపతి అయిన దేవుని చిత్తమునకు సమర్పించుకుంటామో ఇంక దేనికీ భయపడము. విశ్వాసమునకు కర్త దానిని కొనసాగించువాడైన యేసువైపు చూస్తు ముందుకు సాగిపోతున్నాము. నీతిమంతులు విశ్వాసము మూలముగా జీవిస్తున్నారు. రేపటినిగూర్చి వారికి చింత లేదు. ఈ రోజు సర్వాధిపతియైన దేవుడు తోడైయున్నాడు. మాకు ఏ కొదువ లేకుండ మమ్మును నడిపిస్తాడు అనే జ్ఞానము పొందుతారు. మన ఊపిరి ఆయన ఆధిపత్యములోనే ఉంది. మనము తెలిసి తెలియక ఈ గుడి నేనే కట్టాను. ఈ కార్యములు ప్రభువుకొరకు నేనే చేశాను అంటుంటాము. కాని సర్వాధిపతియైన దేవుడు నీచేత ఈ కార్యములన్నీ చేయించాడు అనే సంగతి జ్ఞాపకము చేసికొని మహిమ, ఘనత ఆయనకే చెల్లించాలి. మనము ఆయన వాడుకొనే పాత్రలము మాత్రమే.

ఓ రోజు నిమ్స్ హాస్పిటల్‌నుండి ఒక ఫోన్ వచ్చింది. గుంటూరు నుండి వారు వచ్చారట. వారి 9 సం॥ల వయస్సున్న పాప క్రిందపడితే మెడ విరిగిపోయింది. ఎవరో వారికి యు.పి.ఎఫ్. ఫోన్ నెంబర్ ఇచ్చారట. అమ్మా మా పాపకు ఆపరేషన్ సక్సెస్ కావడానికి ప్రార్థన చేయమని ఫోన్‌లో చెప్పి ఒకటే ఏడుపు. నేను వారిని ధైర్యపరచి ఆదరణ మాటలు చెప్పి ప్రార్థన చేశాను. పాపకు శ్వాస పీల్చుకోవడము కష్టముగా ఉందని చెప్పారు. వారితో – నీ బిడ్డ ఊపిరి సర్వాధిపతియైన దేవుని చేతిలో ఉంది. ఊపిరిని ఇచ్చిన దేవుడికి, దానిని కాపాడే శక్తికూడ ఉంది. మీరు భయపడక ప్రార్థించమని చెప్పాను.

మా పెద్దక్క ఎలిజబెత్ థామస్ గారి మనుమడు తల్లిదండ్రులు కోపగించారని ఇంటినుండి వెళ్లిపోయాడు. తల్లిదండ్రులకు బంధువుల కందరికి బాబు ఎక్కడికి వెళ్లాడో తెలియక కలవరముతో నిండుకొని యున్నారు. ఆ బాబు చాలా తెలివైనవాడు చురుకైనవాడు. ఆ బాబు అంటే నాకుకూడ చాలా ఇష్టము. ఆ బాబు కనపడటము లేదనగానే నాకు నిద్ర పట్టక ఎన్నోసార్లు లేచి ప్రార్థన చేశాను. ప్రభువా, నీవు సర్వాధిపతివి. నీ కన్నులు సర్వజీవులమీద ఉన్నాయి. బాబు ఎక్కడ ఉన్నాడో నీకు తెలుసు. నీ కన్నులకు మరుగైనది ఏదీ లేదని ప్రార్థించాను. దేవునికి స్తోత్రము! ఎంత గొప్ప అద్భుతము జరిగిందంటే ఆ బాబు ఒక క్యాథలిక్ ఫాదర్ చేతికి చిక్కాడు. స్నేహితునితో కలిసి బస్సులో దాదాపు 12 గంటల ప్రయాణము గల దూరప్రాంతమునకు వెళ్లుతుండగా ఆ ఫాదర్‌కు అనుమానము వచ్చి మా అక్కగారికి ఫోన్‌చేసి సంగతి తెలియజేశాడు. బాబు సురక్షితముగా తల్లిదండ్రుల దగ్గరకు చేర్చబడ్డాడు. ఫాదర్ చేతికి కాకుండా ఏ దొంగచేతికో చిక్కితే పరిస్థితి ఎలాగుండేదో? ఆయన కాపుదల ఆయన బిడ్డలకు ఎల్లవేళల్లో ఉంటుంది. ఆయన సెలవు లేకుండా నీ జీవితములో ఏదీ సంభవించదు. ఆయన రెక్కలతో నిన్ను కప్పుతాడు. మొన్నటిరోజు అర్థరాత్రి వేళ ఒక సహోదరి ఫోన్ చేసి అమ్మా, నా భర్తకు గుండెపోటు వచ్చింది. ప్రార్థన చేయమని కోరింది. నాకు తెలుసు ఆ సహోదరునికి ఏమీ కాదని ప్రార్థన చేశాను. కొద్ది రోజుల్లో ఆ సహోదరుడు బాగై ఆరాధనలో పాల్గొంటున్నాడు. దేవునికి స్తోత్రము! దేవుని సెలవులేకుండా నీ తలవెండ్రుకలలో ఒకటైనను నేలరాలదు.

**"రెండు పిచ్చుకలు కాసుకు అమ్మబడును గదా; అయినను మీ తండ్రి సెలవులేక వాటిలో ఒకటైనను నేలనుపడదు. మీ తలవెండ్రుక లన్నియు లెక్కింపబడియున్నవి గనుక మీరు భయపడకుడి, మీరనేకమైన పిచ్చుకలకంటె శ్రేష్ఠులు."** – మత్తయి 10:29-31

ఆయన సెలవులేకుండా ఒక పిచ్చుకే నశించకుంటే ఆయన రూపములో సృజింపబడిన మనము ఎంత భద్రముగా కాపాడబడతాము! ఆయన మనకొరకు తన ప్రాణము పెట్టాడు. మనలను దేవుడు మరచిపోవడానికి ఆయన అన్యాయస్థుడు కాడు. రెండు పిచ్చుకలు ఒక కాసుకు అమ్మబడితే తండ్రి సెలవులేకుండా వాటిలో ఒకటైనను నశించదు. మీరనేకమైన పిచ్చుకలకంటే శ్రేష్ఠులు కనుక భయపడవద్దని బోధిస్తున్నాడు.

మనుష్యులకు భయము సహజమే. ఏ రోగము వస్తుందో, ఏ కీడు సంభవిస్తుందో, వృద్ధాప్యములో నన్నెవరు చూస్తారని ఏదో ఒక భయము మనలను వెంటాడుతూనే ఉంటుంది. కాని భయపడకుమని ప్రభువు సెలవిస్తున్నాడు. ఆయన సర్వాధిపతి. ఆయన సెలవు లేకుండా నీకేదీ సంభవించదు. కొన్నిసార్లు దేవుడు నాకిచ్చిన ముగ్గురు బిడ్డలనుగూర్చి ఆలోచిస్తాను. వారుకూడ దేవుని ఆరాధించాలని, సేవించాలని నా ఆశ. నాకు తెలుసు, వారు సర్వాధిపతియైన దేవుని ఆధిపత్యములోనే ఉన్నారని. వారెంత వద్దనుకున్నా దేవుడు వారిని వదిలిపెట్టడు. నీతిమంతుల వేరు తప్పకుండ చిగురిస్తుంది. నేను దేనిగూర్చి యింక చింతించను అని తీర్మానము చేసికున్నాను. రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు సర్వాధిపతి అద్వితీయుడైన దేవుని నేను సేవిస్తున్నాను. దేవుడు నా పిల్లలను మరచిపోడు కనుక నేను దేనికీ భయపడను.

కొందరికి రోగమంటే భయము. ఒక యౌవనస్థురాలు చెపుతుంది. ఆమె జీవితమంతా పాపముతో నిండియుంది కాబట్టి ఎయిడ్స్ వ్యాధి సోకుతుందని భయపడుతుంది. ఆ బిడ్డతో నీవు భయపడకు. నీ పాపపు బంధకములనుండి దేవుడు నిన్ను విడిపిస్తాడు అని చెప్పి ప్రార్థించాను. ఏ దుర్మార్గుడు ఆ బిడ్డను వెంటాడుతున్నాడో వాడిని తరిమివేయమని ఆ పాపపు కట్లను త్రెంపివేసి విడుదల దయచేయమని సర్వాధిపతియైన దేవుని నామములో అధికారముతో ప్రార్థించాను. ఎందుకంటే ఆ బిడ్డ పశ్చాత్తాప హృదయముతో విరిగి నలిగిన హృదయముతో దేవుని క్షమాపణ అడుగుతుంది. కనుక ఆ బిడ్డ పక్షముగా నా ప్రార్థన అంగీకరించి కనికరించి ఆ బిడ్డను పరిశుద్ధపరచమని ప్రార్థించాను.

రోగ భయము, పాప భయము, శత్రు భయము, ఇరుకులు ఇబ్బందులు భయాలతో జీవితమంతా నరకప్రాయము చేసికోకుండ నీతిమంతులు అనుదినము విశ్వాసము మూలముగా జీవించాలి.

నీ జీవితములో సంభవించే ఏ గాలి తుపానులైనా, సుడిగుండాలైనా, బాధలైనా భయాలైనా సమస్తము ఆయన ఆధిపత్యము క్రిందే ఉన్నాయి. ఆయన ఒక్కమాటతో నీ జీవితములో నీవు ఎదుర్కొనే గాలి తుపానులను అణచివేస్తాడు. నీ విరోధులను, పగ వారినందరిని అణచివేస్తాడు. శత్రువుల ముందు భోజనపు బల్లను సిద్ధపరుస్తాడు.

**"భూమియు దాని సంపూర్ణతయు లోకమును దాని నివాసులును యెహోవావే."** – కీర్తనలు 24:1

ఆయనే సర్వభూమికి మహారాజు. ఆయనే సర్వాధిపతి. భూలోకములో పరలోకములో ఆయనకు సర్వాధికారము యివ్వబడింది. కాబట్టి నీ సమస్య ఏదైనను **"సర్వాధిపతి"** అను నామముతో దేవుని స్తుతించు, ప్రార్థించు. సర్వాధిపతియైన దేవుడు తప్పక నిన్ను కనికరిస్తాడు.

## 291. సమీపింపరాని తేజస్సులో ఉండువాడు

– 1 తిమోతి 6:16

**"సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు అమరత్వముగలవాడైయున్నాడు. మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు, ఎవడును చూడనేరడు; ఆయనకు ఘనతయు శాశ్వతమైన ప్రభావమును కలిగియుండును గాక. ఆమేన్."** – 1 తిమోతి 6:16

సమీపించరాని మహా తేజస్సులో నివసించేవాడు. అంటే మనము ఆయనను చూడలేము సమీపించలేము. అంత గొప్ప మహా తేజస్సులో నివసించే ప్రభువు, నీ చీకటి బ్రదుకును మార్చడానికి నీ దగ్గరకు వస్తున్నాడు. నీవు ఆయన దగ్గరకు వెళ్లలేవు కనుక ఆయనే ఆ పరలోక భాగ్యమును, తండ్రితో సహవాసమును విడిచిపెట్టి వెలుగుగా ఈ లోకానికి వచ్చాడు.

సమీపించరాని తేజస్సులో ఉండే దేవుడు, వెలుగుమయమైన దేవుడు చీకటి, అంధకారము, పాపము, రోగము, శాపముతో నిండియున్న నిన్ను వెదికి రక్షించడానికి వచ్చాడు. అదే క్రిస్మస్ శుభవర్తమానము. ప్రజలందరికి కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము. ఈ శుభ సందేశము క్రైస్తవులకే కాదు ప్రజలందరికీ సంతోషకరమైన శుభ సందేశము. చీకటిలో అంధకారములో మరణచ్ఛాయలో ఉండేవారి జీవితములను తేజోమయముగా చేయడానికి సమీపింపరాని తేజస్సులో ఉండువాడు ఈ లోకానికి వచ్చాడు.

**"చీకటిలో నడుచు జనులు గొప్ప వెలుగును చూచుచున్నారు మరణచ్ఛాయగల దేశనివాసులమీద వెలుగు ప్రకాశించును."**

– యెషయా 9:2

**"నీకు వెలుగు వచ్చియున్నది, లెమ్ము, తేజరిల్లుము. యెహోవా మహిమ నీమీద ఉదయించెను. చూడుము భూమిని చీకటి కమ్ముచున్నది. కటికచీకటి జనములను కమ్ముచున్నది యెహోవా నీమీద ఉదయించు చున్నాడు ఆయన మహిమ నీమీద కనబడుచున్నది."**

– యెషయా 60:1,2

# దేవుని వెయ్యి వాగ్దానములు

గత సంచిక తరువాయి...

## 121. రక్షణార్థమైన తన దక్షిణహస్తబలము చూపును.

– కీర్తనలు 20:6

**"యెహోవా తన అభిషిక్తుని రక్షించునని నాకిప్పుడు తెలియును రక్షణార్థమైన తన దక్షిణహస్తబలము చూపును తన పరిశుద్ధాకాశములోనుండి అతని కుత్తరమిచ్చును."** – కీర్తనలు 20:6

ఈ వాగ్దానము దావీదు రచించిన 20వ కీర్తనలోనిది. కీర్తనకారుడు యుద్ధాన్ని ఎదుర్కోనున్న సమయంలో రాజుకోసం ప్రార్థనగా ఈ కీర్తన వ్రాశాడు. ఇక్కడ రాజు క్షేమం విషయంలో ప్రజలు శుభములు తెలుపుచూ దేవునికి తమ నిబ్బరాన్ని ఆనందాన్ని వెల్లడి చేస్తున్నారు.

ఒక మనిషి దేవునిపై నమ్మకము పెట్టుకోవడం పై అతని జీవితంలోని అనుభవాలు, అతను పొందే ఫలితాలు ఆధారపడి ఉంటాయి. ఇక్కడ యెహోవాయే నిజమైన శాశ్వతుడైన రాజు అనే ఒప్పుకోలు కనిపిస్తుంది. సత్యంతో ఆత్మతో ప్రార్థన చేసేవారు తమ ప్రార్థనలకు జవాబు ఆశిస్తారు. కేవలం ఆచారం కోసం ప్రార్థించడంలో వారు సంతృప్తిచెందరు. ఇక్కడ అభిషిక్తుడు అంటే యేసుప్రభువు. యూదులకు రాజుగా జన్మించాడు (మత్తయి 1:1, 2:2–6) దేవుడు తన ప్రజలను రక్షించడానికి విజయవంతమైన తన కుడిచేతిబలమును ప్రయోగిస్తాడు. యేసుప్రభువు జననములో ప్రభువు దూత స్వప్నమందు యోసేపునకు కనబడి – నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకు, ఆమె పరిశుద్ధాత్మవలన గర్భము ధరించింది. ఆమె ఒక కుమారుని కంటుంది, ఆయన తన ప్రజలను వారి పాపములనుండి రక్షిస్తాడు గనుక ఆయనకు యేసు అని పేరుపెడతారు (మత్తయి 1:20–21) అని చెబుతాడు. యేసు అనే మాటకు రక్షకుడని అర్థం.

రక్షించేవాని హస్తము చాలా బలముగా ఉంటుంది. ఆయన సర్వశక్తిగల దేవుడు. ఆయన మనలను మన పాపములనుండి, వ్యసనములనుండి, క్రుంగుదలనుండి, సమస్యలనుండి, ఇబ్బందులనుండి కష్టనష్టములనుండి శోధనలనుండి, అనేక బంధకములనుండి రక్షిస్తాడు.

**1. ముదిమివచ్చువరకు ఆయన మనలను ఎత్తికొంటాడు.**

**"యాకోబు ఇంటివారలారా, ఇశ్రాయేలు ఇంటివారిలో శేషించిన వారలారా, గర్భమున పుట్టినది మొదలుకొని నా చేత భరింపబడినవారలారా, తల్లి ఒడిలో కూర్చుండినది మొదలుకొని నేను చంకపెట్టుకొనినవారలారా, నా మాట ఆలకించుడి. ముదిమి వచ్చువరకు నిన్ను ఎత్తికొనువాడను నేనే తలవెంట్రుకలు నెరయువరకు నిన్ను ఎత్తికొనువాడను నేనే నేనే చేసియున్నాను చంకపెట్టుకొనువాడను నేనే నిన్ను ఎత్తికొనుచు రక్షించువాడను నేనే".**

– యెషయా 46:3,4

ప్రభువు మనము తల్లి గర్భమున పుట్టినది మొదలుకొని మనలను భరిస్తాడు, తల్లి ఒడిలో కూర్చుండినది మొదలుకొని మనలను తన చంకన పెట్టుకుంటాడు. ముదిమి వచ్చువరకు, తలవెంట్రుకలు నెరయువరకు ఎత్తికొంటాడు, రక్షిస్తాడు ఆయనే మనలను నిర్మించాడు. ఆయనే మనలను రక్షించువాడు.

**2. నాశనకరమైన జిగటగల దొంగ ఊబి నుండి రక్షిస్తాడు.**

**"యెహోవాకొరకు నేను సహనముతో కనిపెట్టుకొంటిని ఆయన నాకు చెవియొగ్గి నా మొఱ్ఱ ఆలకించెను. నాశనకరమైన గుంటలోనుండియు జిగటగల దొంగ ఊబిలోనుండియు ఆయన నన్ను పైకెత్తెను నా పాదములు బండమీద నిలిపి నా అడుగులు స్థిరపరచెను."** – కీర్తనలు 40:2

ఇక్కడ దావీదు భక్తుడు – నేను యెహోవాకొరకు సహనముతో కనిపెట్టుకొన్నాను. ఆయన నా మొఱ్ఱ విని నేనుపడియున్న నాశనకరమైన గుంటలోనుండి జిగటగల దొంగ ఊబిలోనుండి నన్ను పైకి లేవనెత్తాడు. బండమీద నా పాదములు స్థిరపరచాడు అని అంటున్నాడు.

**3. సాతాను తంత్రముల నుండి రక్షిస్తాడు.**

సాతాను తంత్రములను మనము ఎరుగనివారముకాము (2 కొరింథీ 2:11) అని అపొస్తలుడైన పౌలు అంటున్నాడు. **"ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటిమీదను మీకు అధికారము అనుగ్రహించి యున్నాను; ఏదియు మీకెంతమాత్రమును హానిచేయదు."** – లూకా 10:19 అని యేసుప్రభువు చెప్పాడు.

"సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును." – రోమా 16:20

**4. యెహోవా హస్తబలము ఆయన సేవకులయెడల కనుపరుస్తాడు.**

**"మీరు చూడగా మీ హృదయము ఉల్లసించును మీ యెముకలు లేతగడ్డివలె బలియును యెహోవా హస్తబలము ఆయన సేవకులయెడల కనుపరచబడును."** – యెషయా 66:14

**5. యెహోవా దక్షిణ హస్తము సాహసకార్యములను చేస్తుంది.**

**"నీతిమంతుల గుడారములలో రక్షణనుగూర్చిన ఉత్సాహ సునాదము వినబడును యెహోవా దక్షిణహస్తము సాహసకార్యములను చేయును యెహోవా దక్షిణహస్తము మహోన్నతమాయెను యెహోవా దక్షిణహస్తము సాహస కార్యములను చేయును."** – కీర్తనలు 118:15,16

అందుకే ఓ భక్తుడు నీ బలమైన చేతితో నన్ను పట్టుకో, నీ చిత్తములో నన్ను నడిపించు. శిల్పిఅయిన నీ చేతిలో నేనొక శిలను, అనుక్షణము నన్ను చెక్కి నాకు రూపునివ్వు. అంధకారలోయలో నేను సంచరించినా నాకు భయము లేదు; నీ వాక్యము నాకు శక్తినిస్తుంది. నా త్రోవకు వెలుగునిస్తుంది. నేను ఘోరపాపిని, పాపపు ఊబిలో పడి ఉన్నాను నన్ను లేవనెత్తు, శుద్ధి చేయి, నీ ప్రేమను పొందనివ్వు. ఈ భూమిపై రాజువు నీవే, నా హృదయంలో శాంతి నీవే, నీ ఆత్మను నాపై కుమ్మరించు జీవితాంతము నీ సేవ చేస్తానని దేవుని వేడుకొంటూ తన  అనుభవం తెలియజేస్తున్నాడు. కావున అటువంటి గొప్ప ప్రభువు రక్షణార్థమైన తన దక్షిణహస్తబలమును నీ జీవితంలోనూ తప్పక చూపుతాడు. నీకు రక్షణను అనుగ్రహిస్తాడు.

## 122. నిశ్చయముగా నీ దుర్దశను నీవు మరచెదవు

– యోబు 11:16

**"నిశ్చయముగా నీ దుర్దశను నీవు మరచెదవు దాటిపోయిన పారు నీటిని జ్ఞాపకము చేసికొనునట్లు నీవు దానిని జ్ఞాపకము చేసికొనెదవు."**

– యోబు 11:16

ఈ వాగ్దానమునకు ఒక షరతు ఉంది. **"నీవు నీ మనస్సును తిన్నగా నిలిపినయెడల నీ చేతులు ఆయనవైపు చాపినయెడల పాపము నీ చేతిలోనుండుట చూచి నీవు దాని విడిచినయెడల నీ గుడారములలోనుండి దుర్మార్గతను నీవు కొట్టివేసినయెడల నిశ్చయముగా నిర్దోషివై నీవు సంతోషించెదవు నిర్భయుడవై నీవు స్థిరపడియుందువు. నిశ్చయముగా నీ దుర్దశను నీవు మరచెదవు."** – యోబు 11:13–16

యోబు స్నేహితులు యోబుకు ఈ మాట చెబుతున్నారు. యోబు పశ్చాత్తాపపడి, కరుణించమని దేవున్ని వేడుకొంటే అతను పోగొట్టుకున్నవన్నీ తిరిగి లభిస్తాయని అంటున్నారు. ఇలాంటి ఆశాభావాన్ని యోబులో కల్పించడానికి ప్రయత్నించడంద్వారా వారు తామేదో యోబుపట్ల బోలెడంత సానుభూతి, జాలి చూపుతున్నట్టుగా భావిస్తున్నారు. కాని యోబుకు ఇవి వర్తించవు.

నీవు నీ మనసు దేవునిపై నిలిపి నీ చేతులు ఆయనవైపు చాపినయెడల, పాపమును విడిచినయెడల, నీ గుడారములోనుండి దుర్మార్గతను నీవు కొట్టివేసినయెడల నిశ్చయముగా నీ చెడ్డ దశను, దురవస్థను నీవు మరచి పోతావు. దాటిపోయిన పారు నీటిని గుర్తుకు తెచ్చుకొన్నట్లు గుర్తుచేసికుంటావు తప్ప గతకాలంలో నీ దుస్థితి, దుర్దశను తలంచుకొని చింతించవు. క్రుంగిపోవు దేవుడు నీ దుర్దశను మరువజేస్తాడు.

**"నీ ఆశ భంగము కానేరదు."** – సామెతలు 24:14. దేవుడు నీ ఆశను భంగపరచడు. ఆయన ఆశించినదానిని ఆకలిగొనినవారికి ఇచ్చే దేవుడు. ప్రతి జీవికోరికను తృప్తిపరచేవాడు. నమ్మినవారియెడల తన మహిమను కనుపరుస్తాడు. ఇప్పుడు నీ స్థితి ఎలాగున్నా నిన్ను నీవు దేవుని చిత్తమునకు సమర్పించుకొని నీ మనవులు, కోరికలు, నీ ప్రస్తుత దశను దేవునికి తెలియజేస్తే ఇప్పుడు నీ స్థితి కొద్దిగానున్నా తుదకు నీవు మహాభివృద్ధి పొందుతావు.

**"నీవు జాగ్రత్తగా దేవుని వెదకినయెడల సర్వశక్తుడగు దేవుని బతిమాలు కొనినయెడల నీవు పవిత్రుడవై యథార్థవంతుడవైనయెడల నిశ్చయముగా ఆయన నీయందు శ్రద్ధ నిలిపి నీ నీతికి తగినట్టుగా నీ నివాసస్థలమును వర్ధిల్లజేయును. అప్పుడు నీ స్థితి మొదట కొద్దిగా నుండినను తుదను నీవు మహాభివృద్ధి పొందుదువు.** – యోబు 8:5,6,7

" ఉదయమున నీ కృపతో మమ్మును తృప్తిపరచుము అప్పుడు మేము మా దినములన్నియు ఉత్సహించి సంతోషించెదము." - కీర్తనలు 90:14

ప్రార్థించండి! పాల్గొనండి!!

# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/E/3, రాంనగర్ ఈ-సేవ బస్ స్టాప్‌కు ఎదురుగా
ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి, మూడవ కుడి మలుపు,
రాంనగర్, హైదరాబాద్-500 020.
ఫోన్ : 040-27624030 / 31, 29704032



# 100 రోజులు
# ఉదయకాల ప్రార్థనలు

**(సిలువ ధ్యానములు, పునరుత్థాన శక్తి, పరిశుద్ధాత్మ శక్తి మరియు రెండవ రాకడ సందేశములు)**

తేదీలు : **2019 మార్చి 11 నుండి జూన్ 18 వరకు**

సమయము : ప్రతి రోజు ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు

స్థలము : సెంటినరి బాప్టిస్టు చర్చ్, క్లాక్ టవర్ దగ్గర, సికింద్రాబాద్ - 03.

**విలువైన వర్తమానములను అభిషిక్తుల**
**ద్వారా వినండి! ఆత్మీయ ఆశీర్వాదములను పొందండి!!**
**మీ అవసరతల నిమిత్తము ప్రత్యేక ప్రార్థనలు చేయబడును.**

యు.పి.ఎఫ్. రాంనగర్ చర్చి నుండి
సెంటినరి బాప్టిస్ట్ చర్చి వరకు
బస్సు సౌకర్యము కలదు.

ప్రభు సేవలో
**- జాయ్ చెరియన్**
ఫౌండర్ ప్రెసిడెంట్ (UPF)

## అందరికీ ఆహ్వానము

"యెహోవా, ఉదయమున నా కంఠస్వరము నీకు వినబడును ఉదయమున నా ప్రార్థన నీ సన్నిధిని సిద్ధముచేసి కాచియుందును."
– కీర్తనలు 5:3

# దేవుని వెయ్యి ఆదేశములు

## 153. "దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి." – ఫిలిప్పీ 4:6

విశ్వాసి దేవుడు గొప్పవాడని చెబుతూ హృదయంలో కలవరము పెట్టుకొని ఎప్పుడూ భయంతో, దిగులుతో ఉండవద్దు. విశ్వాసి విశ్వాసంతో నింపబడి ఉండాలి. లోకాన్ని జయించిన విజయము మన విశ్వాసమే. కావున విశ్వాసి దేనిగురించికూడ చింతించవద్దు. ఈ ఆదేశమును పాటిస్తే నీకు దేవుని సమాధానము ఉంటుంది. **"అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును."** – ఫిలిప్పీ 4:7. నీ హృదయమునకు, నీ తలంపులకు దేవుని కాపుదల ఉంది కావున నీవు చింతించవద్దు. లోకంలో వచ్చే అనేక రోగాలు గుండెపోటు, హై బి.పి., షుగర్, డిప్రెషన్ ఇవన్నీ చింతతోనే వస్తాయి. భవిష్యత్తు గురించి భయపడడం, కుటుంబం ఏమౌతుందోనన్న భీతి, చింతించడం, అతిగా ఆలోచించడంవలన తలలోని సన్నని తీగవంటి నరాలు చిట్లిపోయి అనేక అనర్థాలు సంభవిస్తాయి. విశ్వాసి అనే పేరు కలిగి ప్రతిదానికి చింతించే స్వభావము నీలో ఉండకూడదు. విశ్వాసి విశ్వాసంతో ముందుకు సాగాలి. నీతిమంతుడు విశ్వాసమూలంగా జీవిస్తాడు. కొందరు విశ్వాసుల్లో ఏమాత్రము విశ్వాసము కనబడకపోగా భయంతో నిండి ఉంటారు. అలా ఉంటే లోకానికి నవ్వులాటగా ఉంటుంది. 'గొప్ప దేవుడంటావు, ఇంతగా భయపడుతున్నావు' అని గేళి చేస్తారు. అలాంటప్పుడు నీవు ప్రార్థించి దేవుని శక్తిని అడగాలి. దేనిని గురించిన చింత, విచారం నీకు ఉండొద్దు. చింతించవద్దు గాని ప్రతి విషయంలో ప్రార్థన, విజ్ఞాపన చేయాలి. ప్రార్థించేవారికి చింత ఉండదు. చింతించేవారు ప్రార్థన చేయరు. గతకాలంలో నీకు దేవుడు చేసిన మేలులకు కృతజ్ఞతలు చెల్లించాలి. చేయబోయే కార్యములకొరకు ముందుగానే దేవునికి స్తుతులు చెల్లించాలి. కృతజ్ఞతాపూర్వకంగా నీ విన్నపములు, యాచనలు దేవునికి తెలియజేయాలి. అప్పుడే సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము నీ హృదయమునకు, నీ తలంపులకు కావలి ఉంటుంది. దేవుని కాపుదల లేకుంటే నీవు తప్పక భయభీతులచేత, చింతచేత క్రుంగిపోతావు. కొందరు ఆత్మహత్య చేసికుంటారు. వారికి ఏ నియంత్రణ ఉండదు. భయభీతుల్లో ఉండి ఎటూతోచక వారి జీవితములను చాలించుకుంటారు. ఒకతను చింత, భయంతో 'చార్మినార్' ఎక్కి చావబోతుండగా కొందరు అతన్ని అదుపుచేసిన అనంతరం 'అనుకున్నది సాధ్యం కానందున నేను చనిపోవాలని నిశ్చయించుకున్నాను' అని విలేకరులతో చెప్పాడు. పౌలు భక్తుడైతే బ్రతుకుట క్రీస్తు, చావైతే లాభము అని ప్రభువులో ఆనందిస్తున్నాడు. కావున విశ్వాసికి ఏ భయం ఉండకూడదు. నిర్భయంగా జీవనమును కొనసాగించాలి. దేవుని సమాధానం ఎల్లప్పుడు మీకు లభిస్తుంది.

## 154. "యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి." – ఫిలిప్పీ 4:8

సోదరులారా, ఏవి నిజమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి శుద్ధమైనవో, ఏవి అందమైనవో, ఏవి మంచిపేరు గలవో, శ్రేష్ఠమైనవేదైనా మెప్పుకు తగినవేవైనా ఉంటే అలాంటివాటిని గురించే తలపోస్తూ ఉండండి. పౌలు భక్తుడు సమైక్యతను పాటించాలి, దేవునిలో ఆనందించాలి, సాత్వికంగా ఉండాలి. ఏ విషయమై చింతించక ప్రార్థించాలి, మంచివాటిని తలపోస్తూ ఆచరణలో పెట్టమని ఫిలిప్పీ సంఘమును హెచ్చరిస్తున్నాడు.

మన మనసు, తలంపులు ఆధ్యాత్మిక జీవితంలో అత్యంత ప్రాముఖ్యమైనవి. మన చర్యలను అవే నిర్ణయిస్తాయి. (1) విశ్వాసులు క్రొత్త మనస్సు కలిగి ఉండాలి. **"మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరిశీలించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి."** – రోమా 12:2

(2) పరలోక సంబంధమైన విషయాలపైనే మనస్సు పెట్టుకోవాలి. **"పైనున్న వాటిమీదనే గాని, భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి."** – కొలస్సీ 3:2

(3) దేవుని వాక్కుకు సంబంధించిన వాటిమీదే మీ తలంపులు లగ్నం చెయ్యాలి. **"దుష్టుల ఆలోచనచొప్పున నడువక పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు."** – కీర్తనలు 1:1,2

పై మూడు విషయాలపై నీ మనస్సు కేంద్రీకరించకపోతే పాప సంబంధమైనవి, లోక సంబంధమైనవి, దుర్మార్గమైనవి మనలోని భ్రష్టస్వభావానికి ఇంపుగా అనిపిస్తాయి. **"ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా ఆపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవి చేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు."** – గలతీ 5:16,17. అలాంటి వాటిపై మన ఆలోచనలు పెట్టుకుంటే, వాటిని చేయాలన్న కోరిక మనలను లొంగదీయవచ్చు. మన ఆలోచనలెప్పుడూ నిజమైన, పవిత్రమైన, శ్రేష్ఠమైన వాటిమీదే ఉంటే పాపపు తలంపులను తిరస్కరించి వాటిని జయించగలుగుతాము. కాబట్టి మీరు చదువుచున్నది ఏమిటో, ఎలాంటి వాటిని చూస్తున్నారో, ఎలాంటి వాటిని చేస్తున్నారో గ్రహించి ఏవి న్యాయమో, ఏవి సత్యమో, ఏవి రమ్యమో, ఏవి పవిత్రమో, ఏవి ఖ్యాతిగలవో వాటిని తలపోస్తూ ఉండండి. మీ మదిని (హృదయాన్ని) దేవుని వాక్యముతో నింపుకొనండి.

## 155. "ప్రభువు నామమున బోధించిన ప్రవక్తలను, శ్రమానుభవమునకును ఓపికకును మాదిరిగా పెట్టుకొనుడి." - యాకోబు 5:10

కొన్నిసార్లు మనము సహనమును కోల్పోతాము. ప్రయాసపడి కోపము అణచుకోలేక నోరుపారవేసికొన్నప్పుడు ప్రవర్తన తారుమారైపోతుంది. అప్పుడు పరిశుద్ధాత్ముడు దుఃఖపడుతాడు. ప్రార్థన రాదు, వాక్యము చదవలేము. ఎంతో వ్యాకులపడుతాము. కాని మనము అదే స్థితిలో ఉండకుండా దేవునితట్టు తిరిగి ప్రార్థన చేసి అసమాధానముతో ఉన్నవారి దగ్గరకు వెళ్లి క్షమాపణ అడగాలి. వారు నిన్ను తృణీకరించవచ్చు కాని ప్రార్థించడంవలన దేవునితోను, మనుష్యులతోను సహవాసం పొందడానికి పరిశుద్ధాత్మ దేవుడు మనకు సహాయము చేస్తాడు. అటువంటి సహనాన్ని మనము దేవుని దగ్గరినుండి పొందాలి. **"సహించిన వారిని ధన్యులను కొనుచున్నాము గదా? మీరు యోబుయొక్క సహనమును గూర్చి వింటిరి. ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసికొని యున్నారు."** - యాకోబు 5:11. కొన్ని సార్లు కుటుంబాల్లో విశ్వాసులైన అత్తాకోడళ్లు సహనము కోల్పోయి కలహించుకుంటారు. వాక్కలహంవలన, నోటిమాటలవలన నొప్పి కలుగుతుంది. ఒకరి గురించి ఒకరు ఇతరులకు తెలియజేసినప్పుడు మనస్సుకు చాలా గాయమవుతుంది. సమాధానమును కోల్పోతారు. అప్పుడు ప్రభువుకు ప్రార్థన చేసి తిరిగి వారితో సమాధానమును పొందాలి. ఒక కుటుంబమును నడిపించుటకే మనకు శక్తి ఉండడం లేదు; ప్రభువు నామంలో శ్రమపడిన భక్తులు ఎంతగా బాధననుభవించారు; దైవచిత్తమును నెరవేర్చిన భక్తులు ఎంత సహనము, ఓర్పు కలిగియున్నారు; గొప్ప కార్యములు జరుగుటకు ఎంత దీర్ఘశాంతమును చూపించారని వారిని మాదిరిగా పెట్టుకోవాలి.

## 156. "మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి." - యాకోబు 5:16

మీ పాపములను ఒకరితోఒకరు ఒప్పుకోవాలి. కొన్నిసార్లు నీ జీవితంలో బలహీనతలు వచ్చినప్పుడు దాన్ని కప్పిపెట్టుకొని చాలా భక్తిపరులమని వేషధారణ నటించడం కంటే యథార్థంగా ఉంటూ నీ అవకతవకలను తోటి విశ్వాసులకు తెలియజేసి ప్రార్థన కోరడం, లేదా నీవలన ఏదైనా తప్పు జరిగినప్పుడు ఎదుటివారికి బాధ కలిగితే నీవు ఎంతో తగ్గింపు, వినయంతో వారి దగ్గరకు వెళ్లి క్షమాపణ అడగడం చాలా దీవెనకరము. ఈ ఆదేశమును నీవు పాటించినప్పుడు నీలో స్వనీతి, గర్వము ఉండదు. అహంకారాన్ని ప్రక్కనపెట్టి నిన్ను నీవు తగ్గించుకొనుటకు వీలవుతుంది. నీతిమంతులమని మిమ్మును మీరు అంచనా వేయకుండ మీ పాపమును, బలహీనతలను ఇతరులకు వ్యక్తము చేసి ప్రార్థన సహాయం కోరడం చాలా ఉత్తమమైనది. నీవు చేసిన తప్పును నీవు అంగీకరించడం చాలా గొప్ప విషయం. గొప్పలు చెప్పుకోవడం ప్రతి ఒక్కరికి సాధ్యం. కాని తప్పును ఒప్పుకోవడం కొందరే చేస్తారు. అది చాలా గొప్పగుణం. ఒకసారి ఒక యౌవనస్థుడు నా దగ్గరికి వచ్చి 'అమ్మా, నేను చాలా పెద్ద పాపం చేశాను. ఈనెల దశమ భాగం ఇవ్వకుండా తినేశాను.' అని తన తప్పును ఒప్పుకున్నాడు. అది నాకు చాలా స్వచ్ఛంగా అనిపించింది. ఆ బిడ్డ పట్ల చాలా ప్రేమ, దయ, కనికరం పుట్టుకొచ్చింది. 'దశమ భాగము దేవుని సొమ్ము. దాన్ని మనం తీసికుంటే దొంగలమవుతాము. దేవునిది దేవునికి ఇవ్వాలి' అని చెప్పి ప్రార్థించి, దీవించి, బలపరచాను. పాపములను కప్పుకొనకుండా ఒప్పుకొని విడిచిపెట్టాలని వాక్యము హెచ్చరిస్తుంది. పెద్ద మతగురువుల యెదుట, పెద్దవారియెదుట సాధ్యం కానప్పుడు తోటి విశ్వాసుల దగ్గర ఒప్పుకొని ప్రార్థన సహాయం కోరినప్పుడు వారిమీద దేవుడు తన కనికరాన్ని కుమ్మరిస్తాడు. మరోసారి వేరొక సహోదరుడు దుఃఖముఖముతో వచ్చి 'అమ్మా, నేను కొన్ని సంవత్సరాలనుండి నా భార్య గురించి అబద్ధములు చెబుతున్నాను, ఆమె చాలా మంచిది. నేను ఇతరుల ముందు మంచివాడిగా ఉండాలని ఆమెను తక్కువ చేసి చెప్పాను' అని చెప్పాడు. అందువలన తనకు ప్రార్థన రావడంలేదని, సమాధానంలేదని, గుండె భారంగా ఉందని తెలియజేశాడు. నాకు తెలియజేసిన తర్వాత నెమ్మది లభించిందనికూడా చెప్పాడు. అలాగు నీ గుండెలో ఉన్న భారాన్ని ఒకరితో చెప్పినప్పుడు ఎంతో తేలికైపోతుంది. అది నీ ఆత్మీయవ్యాధిని పోగొట్టి నీ ఆత్మకు, శరీరమునకు ఆరోగ్యమునిస్తుంది. కావున విశ్వాసులు ఒకరితో ఒకరు పాపములను ఒప్పుకొని దేవుని ప్రేమను, కనికరమును పొందాలి.

## 157. "పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే యుండనిమ్ము." - ప్రకటన 22:11

ఈ ఆదేశము ప్రకటన గ్రంథము చివరి అధ్యాయములో ఇలా వ్రాయబడి ఉందంటే నిజంగా విశ్వాసులు గొప్ప జ్ఞానము పొందాలని నేను గ్రహించాను. అందరికీ ఇలాంటి అనుమానములు వస్తాయి. దేవుడు ఎక్కడున్నాడు? దేవుడు ఉంటే మంచివారు శ్రమలు అనుభవించాల్సి వస్తుంది ఎందుకు? దుర్మార్గులు ఎందుకు ఈ లోకంలో ఇంతగా తాండవిస్తున్నారు. అక్రమస్తులెందుకు నానాటికి ఇంతశక్తివంతంగా మారి మంచివారిని అణచివేస్తున్నారు? ఇలాంటివి మన మదిలో మెదలినప్పుడు మనము దేవునివాక్యాన్ని గట్టిగా పట్టుకోవాలి. పరిశుద్ధంగా ఉండాలి. పరిశుద్ధతలోనే సాగిపోవాలి. దేవుని వాక్యము నిత్యము నిలిచేది. ఆకాశము, భూమి గతించినా దేవుని మాటలు గతించవు. పత్మాసు ద్వీపంలో పరవాసియైయున్న పరమార్థ జ్ఞాని యోహాను (యేసురొమ్మున ఆనుకొనినవాడు మరియు యేసుప్రభువు ప్రియ శిష్యుడు) తనకు కలిగిన దర్శనము, ఆత్మదేవుడు బయల్పరచిన సత్యములను ప్రకటన గ్రంథములో ఈ విధంగా వ్రాస్తున్నాడు. చెవిగలవాడు ఆత్మ సంఘములతో చెప్పుమాట వినునుగాక అని చెబుతున్నాడు. ఈ మాటలు వింటే ధన్యత, గైకొంటే ధన్యత.

**"ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను, ఈ గ్రంథములోని ప్రవచనవాక్యములను గైకొనువాడు ధన్యుడు."** - ప్రకటన 22:7

ప్రకటన గ్రంథము అందరికి అందుబాటులో ఉంది. ప్రతి సంఘములో దీన్ని బోధించాలి. ప్రతి కాపరి దీన్ని బోధించబద్ధులైయున్నారు. ఇది చాలా విలువైన గ్రంథము.

**"సమయము సమీపించినదిగనుక ఈ ప్రవచనవాక్యములు చదువువాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు."**

- ప్రకటన 1:3

కావున ఈ రోజు మీకున్న సందేహాలు వదిలిపోవాలని, మిమ్మును కలవరపరచే ఏ కార్యమైనా అది మీ మనస్సునుండి తొలగిపోవాలని ప్రార్థిస్తున్నాను. ఈ ఆధ్యాత్మిక యుద్ధము, ఆత్మీయ పోరాటములో విశ్వాసి గెలవాలంటే విశ్వాసిగా నీవు దేవుని, దేవుడు సెలవిచ్చిన వాక్యాన్ని నమ్మాలి. శ్రమకలిగినప్పుడు యేసుప్రభువు సిలువవైపు చూడాలి. నేను నా జీవితంలో సిలువవైపు చూడటాన్ని అలవాటుగా చేసికున్నాను. చాలా శ్రమలు వచ్చినప్పుడు, భరించలేని బాధ, దుఃఖం కలిగినప్పుడు ఒక్కసారి సిలువలో వ్రేలాడే ప్రభువును చూచినప్పుడు వెంటనే నాలోనుండి ప్రతి బలహీనత పారిపోతుంది. విసుకక, అలయక, పాపాత్ములు తనకు వ్యతిరేకముగా చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను అనుదినము తలచుకొంటే మనకు శక్తి లభిస్తుంది. **"సిలువను గూర్చిన వార్త, నశించుచున్నవారికి వెఱ్ఱితనముగాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి."**

- 1 కొరింథీ 1:18

ప్రతివారు ఏదో ఒక సందర్భములో ఇలా ఆలోచిస్తారు. ఏమిటి ఈ అన్యాయం? దేవుని సేవ చేసేవారికి ఇన్ని బాధలా? ఇంత హింసయా? ఇన్ని అవమానాలా? దేవుని సేవ పేరట వారి జీవితాలు సమర్పించుకొని త్యాగంతో పనిచేస్తున్నప్పుడు నీవు ఎక్కడున్నావు ప్రభువా? ఈ బాధ చూచి దుష్టులను అణగద్రొక్కొచ్చుగదా అని మన పిడికెడంత మెదడుతో అనంత జ్ఞానియైన దేవుని అడుగ ప్రయత్నిస్తాము. మనము అలా ఏ ప్రయత్నాలు చెయ్యొద్దు. కేవలము దేవునియందు నమ్మికయుంచాలి. దేవుని ప్రశ్నలడుగుటకు మనము ఏపాటివారిమి? అంతగా తెగించే వారిమి కాదు. గనుక నీవేమీ భయపడే అవసరము లేదు. ప్రతివాని క్రియల చొప్పున వానివాని జీతమివ్వడానికి నేను త్వరగా వస్తున్నానని ప్రభువు చెబుతున్నాడు.

**"అన్యాయము చేయువాడు ఇంకను అన్యాయమే చేయనిమ్ము, అపవిత్రుడైనవాడు ఇంకను అపవిత్రుడుగానే యుండనిమ్ము, నీతిమంతుడు ఇంకను నీతిమంతుడుగానే యుండనిమ్ము, పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే యుండనిమ్ము. ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వానివాని క్రియచొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది."** – ప్రకటన 22:11,12

ఇది దేవుడు మనకు ఇచ్చిన ఆదేశము. ఎవరైనా నీకు అన్యాయము చేస్తున్నారా? నీవు బాధపడకు. వాడు అన్యాయమే చేయనీ. Let him dig his own grave అనే సామెత ఉంది. వాడు ఇంత వాక్యం విన్నాడు. దేవుని క్రియలు చేశాడు, పరిశుద్ధులను చూస్తున్నాడు వాడు చేస్తున్నది తప్పని వానికి తెలుసు. అయినా దేవుని కార్యాలకు స్పందించడం లేదు; దైవభయంతో ప్రవర్తించడం లేదు. అపవిత్రుడు ఇంకా అపవిత్రంగానే ఉండనివ్వు. పరిశుద్ధుడు –నేను ఇంత పవిత్రతతో బ్రతికితే నాకు ఏమి లాభము? అని అనుకోకూడదు. దేవుడు పరిశుద్ధుడు. తన బిడ్డలుకూడా పరిశుద్ధులుగానే ఉండాలని కోరుతున్నాడు. అతడు దేవుని ఆశ్రయించి పరిశుద్ధుడుగానే జీవించాలి. ఇంకొకరు అపవిత్రంగా ఉన్నారని, అన్యాయం చేస్తున్నారని వారిని చూచి దిగులుపడే అవసరము లేదు. ఎందుకంటే ప్రతివానికి ఇవ్వాల్సిన జీతం ప్రతివాని బహుమానం దేవునివద్ద ఉంది. భక్తుడైన ఆసాపు తన కీర్తనలో భక్తిహీనులనుద్దేశించి ఇలా వ్రాస్తున్నాడు. **"నిశ్చయముగా నీవు వారిని కాలుజారుచోటనే ఉంచియున్నావు. వారు నశించునట్లు వారిని పడవేయుచున్నావు."** – కీర్తనలు 73:18. నాశనమే వారి అంతము. గనుక వారిని గూర్చిన చింత వదిలి నీవు పరిశుద్ధతలోనే కొనసాగాలి. పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే ఉండాలి. **"ఇశ్రాయేలుయెడల శుద్ధహృదయులయెడల నిశ్చయముగా దేవుడు దయాళుడై యున్నాడు."** – కీర్తనలు 73:1

నీకు ఏ అనుమానము అవసరము లేదు. పవిత్రుడవుగా శుద్ధ హృదయంతో ఉండాలి. పరిశుద్ధంగానే దేవుని సేవ చేయాలి. పవిత్రతతోనే ఆయనను అంగీకరించాలి. చుట్టూ చూసి నీవు వ్యాకులపడవద్దు. అనుమానం, భయం అసలే అక్కరలేదు. నిత్యము నిలిచే దేవుని పరిశుద్ధమైన వాక్కులు నీ హృదయంలో పదిలంగా ఉండాలి. అప్పుడు నీకు ఏ భయం ఉండదు. ఈ లోకములో నీకు విజయం కలుగుతుంది. మరియు నీవు నిత్యజీవానికి వారసునివౌతావు.

## 158. "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను."

– యోహాను 4:24

దేవునిగాక ఏ వ్యక్తిని మనము ఆరాధించకూడదు. ఏ ప్రతిమకైనను ఏ రూపానికైనను నమస్కరింపకూడదు. **"మీ దేవుడైన యెహోవా మీకు ఏర్పరచిన నిబంధనను మరచి, నీ దేవుడైన యెహోవా నీ కాజ్ఞాపించినట్లు ఏ స్వరూపము కలిగిన విగ్రహమునైనను చేసికొనకుండునట్లు మీరు జాగ్రత్తపడవలెను. ఏలయనగా నీ దేవుడైన యెహోవా దహించు అగ్నియు రోషముగల దేవుడునై యున్నాడు."** – ద్వితీ.కాం. 4:23-24

పది ఆజ్ఞలలో ఒకటి – నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు అనేది.

**"–నీ దేవుడనైన యెహోవాను నేనే; నేనే దాసుల గృహమైన ఐగుప్తుదేశములోనుండి నిన్ను వెలుపలికి రప్పించితిని; నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు. పైన ఆకాశమందేగాని క్రింద భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు. ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషముగల దేవుడను."** – నిర్గమకాం. 20:2-5

దేవుడు మోషేకు ప్రత్యక్షపరచుకున్నప్పుడు పొద నడుమ అగ్నిజ్వాలలోనుండి మాట్లాడినప్పుడు మోషే ఆయన స్వరమే విన్నాడు కాని ఆయన రూపము చూడలేదు. దేవుడు దహించు అగ్నియు, రోషముగల దేవుడై యున్నాడు.

ఈ ఆదేశము యేసుక్రీస్తు ప్రభువు సమరయ స్త్రీకి తెలియజేశాడు. యోహాను 4వ అధ్యాయంలో ప్రభువు యాకోబు బావి దగ్గర సమరయ స్త్రీని చూచి ఆమెతో మాట్లాడుతున్న సమయంలో ఆమె మాటల ఆధారంగా ఒక గంభీర సత్యాన్ని ఆమెకు తెలిపే అవకాశం ఆయనకు లభించింది. దేవుని ఎక్కడైనా ఆరాధించవచ్చు. ఒకప్పుడు కొంతవరకు ఆరాధన స్థలానికి ప్రాధాన్యత ఉండేది కాని. ఇప్పుడు ఆరాధన స్థలానికి ప్రాధాన్యత ఏమీలేదు. దేవుని పరమతండ్రిగా ఆరాధించాలి. సమరయవారు (యూదేతర ప్రజలు) తాము దేన్ని ఆరాధిస్తున్నదీ నిజంగా ఎరుగరు. దేవుడు తన గురించి వెల్లడించిన సత్యాల ప్రకారం వారు ఆరాధించడం లేదు.

దేవుడు లోకానికి తన గురించి వెల్లడించడానికీ, తాను సిద్ధం చేసిన పాప విముక్తిని తేవడానికి యూదా జాతి కాలువలాంటిది. యేసుప్రభువు యూదుడుగా జన్మించాడు. దేవుడు కోరుతున్న ఆరాధనకు భౌతిక వస్తువులు, గుడులు, స్థలాలు ప్రదేశాలతో ఎలాంటి సంబంధమూ లేదు. **"జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువైయున్నందున హస్తకృతములైన ఆలయములలో నివసింపడు. ఆయన అందరికిని జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు గనుక తనకు ఏదైనను కొదువయున్నట్టు మనుష్యుల చేతులతో సేవింపబడువాడు కాడు."** – అపొ.కా. 17:24,25

నిజమైన ఆరాధన ఆత్మతో చెయ్యవలసినదే. దేవుని ఆత్మమూలంగా తిరిగి జన్మించినవారి హృదయాల్లోనుండే అది రావాలి. దేవుడు ఆత్మగనుక భౌతిక వస్తువులేవీ నిజంగా ఆయనకు ప్రతినిధులుగా ఉండలేవు. ఏకైక శాశ్వతాత్మ దేవున్ని ఆత్మద్వారా మాత్రమే నిజంగా ఆరాధించడం సాధ్యం. అలాంటి ఆరాధన సత్యానికి అనుగుణంగా ఉండాలి. అంటే దేవుడు తన గురించి వెల్లడిచేసినదానికి అనుగుణంగా ఉండాలి. అది మనఃపూర్వకంగా, వాస్తవంగా కపటం లేకుండా ఉండాలి. దేవుడు ఇలాంటి ఆరాధికుల కోసమే చూస్తున్నాడు. దేవుడు ప్రేమామయుడు గనుకే ఇలా వెదకుతున్నాడు. ఆయన మనుష్యుల్ని ప్రేమిస్తూ వారి ప్రేమను ఆశిస్తున్నాడు. వారికి ఉన్నతమైన మేలు జరగాలనే ఆయన కోరిక. నిజదేవుని నిజ ఆరాధికులైతేనే ఇది సాధ్యం. లోకంలో అంతటా కనిపించే ఆచారపరమైన శూన్య ఆరాధన కంటే మరింత శ్రేష్ఠమైన ఆరాధనను ఆయన కోరుతున్నాడు.

ఆరాధన అంటే మన హృదయం, మనస్సు దేవునిచేత, దేవునిగూర్చిన సత్యముచేత నిండియుండుట. మహిమ, ఘనత, శక్తి, ప్రేమవంటి దేవుని అత్యున్నత లక్షణాలతో నిండియుండడము, ఆయనకు సాగిలపడి మ్రొక్కాలి. ఆత్మతో సత్యముతో మన ప్రభుయేసుని ఆరాధించాలి. దేవుని ఆరాధించే నీవు నీ హృదయంలో దేవునికే స్థానం ఇవ్వాలి గాని ఏ వస్తువునకుగాని ఏ వ్యక్తికీగాని స్థానం ఇవ్వకూడదు.

# దేవుడు చేసిన అద్భుతకార్యములు

**1. అఖిల్ కుమార్, తూప్రాన్:** నేను 2018 డిసెంబర్నుండి యు.పి.ఎఫ్ చర్చికి వస్తున్నాను. నా గ్రాండ్ పేరెంట్స్ దేవుని మార్గములోనే ఉన్నా నేను మాత్రం నా స్నేహితులతో తిరుగుతూ త్రాగుడు, డ్రగ్స్‌కు బానిస అయ్యాను. డ్రగ్స్ వలన 2 సార్లు నా శ్వాస ఆగిపోయే స్థితికి చేరుకున్నా కాని దేవుడు నన్ను అద్భుతముగా కాపాడాడు. కాలేజిలో ఇంజినీరింగ్ చేసే సమయంలో అప్పుడప్పుడు చర్చికి వెళ్లాను. 25.12.2018న దేవుడు నాతో మాట్లాడాడు. మనము ఎవరినైనా ప్రేమిస్తే వారికి బహుమానము ఇస్తాము. అలాగు దేవుడు మనల్ని ప్రేమించి తనకుమారుని మనకు బహుమానముగా ఇచ్చాడు. (యోహాను 3:16). ఆ వాక్యముద్వారా దేవుడు నాతో మాట్లాడి తనవైపు ఆకర్షించాడు. మంచి ఉద్యోగముతో నన్ను ఆశీర్వదించాడు. అయితే ఆదివారంకూడా నాకు ఉద్యోగము ఉంటుంది. గనుక ప్రభాతకాల ఆరాధన ఎక్కడ జరుగుతుందో కనుక్కొంటే యు.పి.ఎఫ్.లో ఉంటుందని తెలిసింది. ఆ విధంగా నేను ఆదివార ఆరాధనకు హాజరౌతూ దైవసేవకుల ప్రకటనకు దేవుని ఆజ్ఞకు విధేయత చూపి 25.01.2019న బాప్తిస్మము తీసికున్నాను. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘానికి వందనములు.

**2. శంకర్:** నేను ఎన్.ఐ.ఎన్ (తార్నాక)లో ఉద్యోగము చేస్తున్నాను. మా బంధువులద్వారా 2014వ సంవత్సరంలో ఒకసారి యు.పి.ఎఫ్. సంఘానికి వచ్చాను. అయితే నాకు నిజదేవున్ని తెలిసికోవాలని ఆశ ఉండేది. ఎంతో అన్వేషణ చేశాను. అనేక మతగ్రంథాలు చదివాను. నేనే మార్గము, సత్యము, జీవము నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు (యోహాను 14:6) అని వాక్యము స్పష్టంగా తెలియజేస్తుంది. దానిద్వారా యేసుక్రీస్తు మన రక్షకుడు, రాజు, ఆయనద్వారానే పరలోకరాజ్యము వెళ్తానని 2016వ సంవత్సరములో దేవుని తెలిసికొని 25.01.2019న యు.పి.ఎఫ్.లో బాప్తిస్మము తీసికొని సంఘ ఆరాధనల్లో పాల్గొంటున్నాను. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘానికి వందనములు.

**3. దినేష్:** నేను 2017వ సంవత్సరమునుండి యు.పి.ఎఫ్.కి వస్తున్నాను. మాది క్రైస్తవ కుటుంబవే అయినా నేను అంతగా మందిరానికి వెళ్ళేవాడినికాదు. సోమవారమునుండి శనివారమువరకు ఉద్యోగము చేసి ఆదివారము స్నేహితులతో క్రికెట్ ఆడేవాన్ని. ఆ తర్వాత అలసిపోయి వచ్చి నిద్రపోయేవాడిని. కాని 2017లో యు.పి.ఎఫ్.కి నడిపింపబడ్డాను. ఆ తర్వాత 2,3 నెలల తర్వాత అమ్మగారిని కలిస్తే అమ్మగారు ప్రార్థించి నన్ను యు.పి.ఎఫ్. వాలంటీర్‌గా ఉండమని అవకాశము ఇచ్చారు. అప్పటినుండి నా జీవిత విధానము మారిపోయింది. నా జీవితంలో మందిరము, దేవుని వాక్యము ఒక భాగమైంది. జీవితం పూర్తిగా మారిపోయింది. అమ్మగారి మంచి వర్తమానములద్వారా కుటుంబము, జీవితములో, ప్రవర్తనలో పూర్తిగా మార్పు వచ్చింది. క్రికెట్ ఇతర వ్యసనాలయొక్క ఆనందం అరగంట, గంట మాత్రమే ఉండేది. కాని దేవునిలో ఉంటే ఆ ఆనందాన్ని నిరంతరం అనుభవించవచ్చు. లోకానుసారమైన ఆశలు, త్రాగుడు, తినడం అన్నీ చిన్న విషయాలు. యేసుప్రభువు మనకొరకు ప్రాణం పెట్టిన విషయం ముందు ఇంతటి చిన్న విషయాలు త్యాగం చేయలేమా అని ఇక క్రొత్త జీవితం ప్రారంభించాలని, సువార్త ప్రకటన చేయాలని బాప్తిస్మం తీసికొని ప్రభువు పనుల్లో ముందుకు వెళ్లాలని 25.01.2019న బాప్తిస్మం తీసికున్నాను. దేవునికి స్తోత్రం. అమ్మగారికి, సంఘానికి వందనములు.

**4. జి. సుమ, తెనాలి:** నేను క్రమముగా జీవపుమాటలు అనే అమ్మగారి టి.వి. కార్యక్రమములు చూస్తూ ఆధ్యాత్మిక మేలులు పొందుచున్నాను. అయితే నేను నాలుగు నెలల గర్భిణిగా ఉన్నప్పుడు (15.2.2018)న అకస్మాత్తుగా కుడికన్ను మసక మసకగా అయి నోరు కుడి వైపుకు పోతూ కుడి చెయ్యి, కుడి కాలు బరువెక్కినవి. నాకు పక్షవాతము వస్తున్నట్లు అనిపించి బలవంతంగా కుడిచెయ్యి పైకి ఎత్తి దేవుని స్తుతిస్తూ అప్పుడే టి.వి.లో వస్తున్న అమ్మగారి జీవపుమాటలు కార్యక్రమంపై చెయ్యి పెట్టి ప్రార్థించుకొన్నాను. దేవుడు వెంటనే విడుదల అనుగ్రహించాడు. నా కడుపులో ఉన్న శిశువును కాపాడి చక్కని కుమారుని అనుగ్రహించాడు. ఇప్పుడు బాబుకు 6 నెలలు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘానికి వందనములు.

**5. ప్రియాంక:** నేను బ్యాంక్ కోచింగ్ నిమిత్తం 3 నెలలు నంద్యాల వెళ్లాను అప్పుడు నా ఆరోగ్యమంతా క్షీణించింది. తిరిగి హైద్రాబాద్‌కు వచ్చాను. డాక్టర్స్‌కి చూయిస్తే పరీక్షలు చేసి ఆర్థరైటిస్ అని చెప్పారు. నేను అమ్మగారు వ్రాసిన చిన్నపుస్తకాలు చదివి దేవుని వాగ్దానాలు నోటితో ఒప్పుకున్నాను. తర్వాత హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు అర్థరైటిస్ లేదని రిపోర్ట్ వచ్చింది. నేను 3 సంవత్సరాలుగా బ్యాంక్ పరీక్షలకు సిద్ధపడుచున్నాను. నేను క్లర్క్ పోస్ట్ కొరకు ప్రయత్నించగా దేవుని మహా కృపనుబట్టి 2019లో ఇండియా మొత్తములో 265 మందిని పి.ఓ. (ప్రొబెషనరీ ఆఫీసర్) కి ఎంపిక చేయగా అందులో నేనొకదానిగా ఉన్నాను. శ్రేష్ఠమైన ఉద్యోగము అనుగ్రహించిన దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘానికి నా వందనములు.

**6. అనిత, కోఠి:** నేను నా కుమారుని ఉద్యోగముకొరకు యు.పి.ఎఫ్. సంఘములో ప్రార్థన విన్నపము తెలియజేశాను. దేవుని కృప, సంఘ ప్రార్థన వలన నా కుమారునికి ఉద్యోగము లభించింది. మరియు నా సహోదరికి బి.పి., సుగర్ ఎక్కువై అస్వస్థతకు గురైనప్పుడు సంఘానికి తెలియజేశాను. సంఘము ప్రార్థించగా దేవుడు అద్భుతమైన స్వస్థతను, విడుదలను అనుగ్రహించాడు. దేవునికి స్తోత్రములు, అమ్మగారికి, సంఘమునకు వందనములు.

**7. ఆర్. మేరమ్మ, రాంనగర్:** మేము కొత్తగూడెం నుండి బ్రతుకుదెరువు కొరకు హైదరాబాద్‌కు వచ్చాము. నా భర్తకి హై బి.పి. వలన కంటినరాలు దెబ్బతిని కంటిచూపు పోయింది. పనికి వెళ్లి ఇంటికి రావడానికి చూపు కనబడక వేరు వేరు బస్సులు ఎక్కి తిరిగి తిరిగి ఇంటికి వచ్చేవాడు. నేను ప్రభువా, నా భర్తను క్షేమంగా ఇంటికి చేర్చు అని ప్రార్థించేదాన్ని. నా కుమార్తె తండ్రి కోసం అనేక హాస్పిటల్స్ తిరిగి వచ్చేది. డాక్టరు లక్షరూపాయలు ఖర్చు అవుతుంది అన్నారు. డబ్బు పెట్టి చికిత్స చేయించే స్తోమత లేక ప్రభువును ప్రార్థించాము. అప్పుడు మేము యు.పి.ఎఫ్. సంఘముగూర్చి విని ఇక్కడికి వచ్చి ప్రార్థించగా దేవుడు అద్భుతముగా సహాయము చేశాడు. హాస్పిటల్‌కి వెళ్లాము. డాక్టర్లు 30,000/- రూపాయలు అవుతుందన్నారు. అయ్యా, పేదవాళ్లము, అంత ఖర్చు పెట్టలేము అన్నప్పుడు 10,000/- రూపాయలకే ఆపరేషన్ చేశారు. సంఘసహవాస ప్రార్థన నా భర్తను బాగు చేసింది. అమ్మగారి వాక్యము విని దేవుని వెయ్యి నామములు వ్రాస్తున్నాను. వ్రాయడము సగములో ఉన్నప్పుడే దేవుడు అతనికి స్వస్థత అనుగ్రహించాడు. దేవుని నామమునకే మహిమ కలుగునుగాక. ప్రార్థించిన అమ్మగారికి, సంఘమునకు వందనములు.

**8. మేరి, టి.ఆర్.టి. క్వార్టర్స్:** మా మామయ్య 4.01.2019న అస్వస్థతకు గురయ్యాడు. గుండెలో కవాటాలు మూసికొని రక్తప్రసరణ జరగడం లేదని

వైద్యులు చెప్పారు. 22.01.2019న అమ్మగారి వద్దకు ప్రార్థన చేయించుటకు తీసికొని వచ్చాము. అమ్మగారు ప్రార్థన చేసి ఏమికాదు. ఏమి టెన్షన్ పడవద్దని చెప్పారు. మేము మరో హాస్పిటల్‌లో చూయించినప్పుడు ఆంజియోగ్రామ్ చేశారు. రక్త ప్రసరణ సరిగ్గా అవుతుంది, సమస్య ఏమి లేదని చెప్పారు. రిపోర్ట్స్ అన్నీ నార్మల్‌గా వచ్చాయి. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘానికి వందనములు.

**9. జ్యోతి సలోమి, చౌటుప్పల్:** నేను 6 నెలలు అనారోగ్యతతో పడకబట్టి ఉన్నాను. ఒళ్లంతా మంటలు, నీరసము, తీవ్ర అనారోగ్యత కలిగింది. ఆహారము తీసికోలేదు, నిద్రపోలేదు. ఎంతో వేదన అనుభవించాను. ఏమౌతుందో తెలియని పరిస్థితి. మధ్యలో ఒకసారి యు.పి.ఎఫ్. సంఘానికి వచ్చి ప్రార్థన చేయించుకొని సంఘానికి ప్రార్థన విన్నపము ఇచ్చి వెళ్లాను. వారు నాకొరకు ప్రార్థించారు. దేవుడు అద్భుతముగా వేదనలన్నీ తొలగించి నన్ను విడిపించాడు. 6 నెలలుగా ఉన్న శరీర బలహీనతనుండి స్వస్థత కలిగింది. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘమునకు వందనములు.

**10. కె. సంతోష్ సాగర్, నాగ్‌పూర్:** నాకు యు.పి.ఎఫ్.నుండి దెబోరాస్వరము పత్రిక క్రమముగా వస్తుంది. మరియు ప్రతి సంవత్సరము క్యాలెండర్ వస్తుంది. ఈ విధంగా నేను యు.పి.ఎఫ్. రచనలద్వారా బలపడుచున్నాను. ప్రభువు నన్ను అనేక ఆపదలనుండి తప్పిస్తున్నాడు. నేను ఒకరోజు రోడ్డుపై నడచి వెళ్తున్నప్పుడు ఒక మారుతి కారు నాకు చాలా దగ్గర నుండి వెళ్లింది. కనీసం డ్రైవర్ హారన్‌కూడా కొట్టలేదు. నేను కేవలం ఒక్క అడుగు ముందుకు వేస్తే నా కాలు కారు చక్రం క్రిందికి వెళ్లి ఉండేది. అది కేవలం దేవుని కృప. దేవుడు అద్భుతముగా నా కాలు కారు చక్రము క్రిందికి పోకుండా కాపాడాడు.

మరియు నేను హై సుగర్ నిమిత్తము చికిత్స పొందుతూ మందులు వాడుచున్నాను. అవి హెవీ డోస్ మందులు. దాని వలన నాకు చాలా నీరసము, బలహీనత కలిగి నడవలేకపోతున్నాను. అయినా ఒక పని నిమిత్తము నన్ను నేను బలపర్చుకొని కిలోమీటరు దూరం వెళ్లాలనుకొన్నాను కాని నేను నా నడక కొనసాగించలేకపోతున్నాను. రోడ్డుమధ్యలో కుప్పకూలిపోయేవాన్ని కాని దేవుడు నా బలహీనత ఎరిగి వెంటనే నాకు తెలియకుండానే ఓ ఆటో అతన్ని నా వద్దకు పంపాడు. అతను వచ్చి నా ప్రక్కన ఆపి - నేను నీవు ఎక్కడికి వెళ్లాలో అక్కడికి చేర్చుతాను; మీరు డబ్బు ఏమి చెల్లించనవసరములేదు అన్నాడు. నేను వెంటనే ఆటో ఎక్కి ఓ హోటల్‌కి వెళ్లి అల్పాహారం తీసికున్నాను. అప్పుడు నా శరీరము సాధారణమైన స్థితికి వచ్చింది. ఈ విధముగా దేవుడు నన్ను అనేకమార్లు ప్రమాదములనుండి తప్పించాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘమునకు వందనములు.

**11. ప్రమీల రాజారావు, విద్యానగర్:** దేవుని కృపవలన, అమ్మగారి ఆశీర్వాదమువలన, సంఘ ప్రార్థనలవలన దేవుడు మా కుటుంబములో శుభకార్యములు జరిగించాడు. నా ఇద్దరు కుమారులు కమలాకర్, రవితేజలకు మంచి జతలను ఇచ్చి ఘనంగా వివాహములు జరిగించాడు. యు.పి.ఎఫ్. సంఘమునకు వచ్చిన తర్వాత నేను సమస్తము నేర్చుకొన్నాను. జ్ఞానము తెచ్చుకొన్నాను. కుటుంబాన్ని కట్టుకోవడానికి జ్ఞానము సంపాదించుకొన్నాను. ఆత్మీయతల్లి బోధలద్వారా నేను మా కుటుంబము ఎంతో ఆశీర్వదింప బడ్డాము. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘానికి వందనములు.

**12. రవి, ఎల్.బి. నగర్:** మేము 2004వ సంవత్సరమునుండి యు.పి.ఎఫ్.కి వస్తు ఆత్మీయముగా, కుటుంబముగా అనేకరీతులుగా దీవింపబడుతున్నాము. 2013వ సంవత్సరంలో నా ఆరోగ్యం క్షీణించింది. టి.బి. అటాక్ అయ్యింది. 2014 జనవరిలో కన్నీటితో ప్రార్థించినప్పుడు **"నేను దానికి ఆరోగ్యమును స్వస్థతను మరల రప్పించుచున్నాను. వారిని స్వస్థపరచుచున్నాను."** - యిర్మీయా 33:6 అనే వాగ్దానము వచ్చింది. దేవుడు మంచి ఆరోగ్యం, శక్తినిచ్చాడు. 2016వ సంవత్సరంలో మా పాప రాణికి ఫైర్ యాక్సిడెంట్ జరిగి శరీరమంతా కాలింది. అమ్మగారు, సంఘము ప్రార్థించారు. దేవుడు మరణం తప్పించాడు. అమ్మగారు వాక్యంతో ధైర్యపరచి పంపారు. మరియు తన శాలువా పాపకు కప్పి ఆర్థిక సహాయం అందించి, వేటగాని ఉరిలోనుండి తప్పిస్తాడని దీవించి పంపారు. 2019 జనవరి ఒకటో తేదినుండి నాకు జ్వరం, తీవ్రమైన కడుపునొప్పి వస్తూ ఉంది. గంట గంటకు నొప్పి తీవ్రత ఎక్కువౌతుంది. అమ్మగారితో ప్రార్థన చేయించుకొన్నాము. అమ్మగారు ఏమికాదు. తక్కువౌతుందని చెప్పి నాకు, నా భార్యకు బట్టలు పెట్టి ప్రార్థించి పంపారు. నేను ఆగకుండా వస్తున్న నొప్పి తట్టుకోలేక పోయాను. కాని భారమంతా దేవునిపై వేశాను. 2019 జనవరిలో నాకు మరల **"నేను దానికి ఆరోగ్యమును స్వస్థతను మరల రప్పించుచున్నాను. వారిని స్వస్థపరచుచున్నాను."** - యిర్మీయా 33:6 అనే వాగ్దానము వచ్చింది. నేను హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యాను. కిడ్నీ ఇన్ఫెక్షన్ అన్నారు. నాకు క్రియాటిన్ లెవల్ 6.6 ఉంది. 1.5 నార్మల్ అట. త్రాగుడు అలవాటు ఉందా? ఎందుకింత ఇన్ఫెక్షన్ ఉందన్నారు. నాకు అలవాటులేదు, త్రాగనన్నాను. 2 రోజులు నీరు త్రాగనివ్వలేదు. అమ్మగారు, సంఘము, యు.పి.ఎఫ్. పాస్టర్ రోజా నాకొరకు ప్రార్థించారు. నేను "దైవిక స్వస్థత" పుస్తకము, దేవుని వెయ్యి నామముల పుస్తకము చదివి ప్రార్థించాను. రెండు రోజుల తర్వాత బాగై డిశ్చార్జ్ అయ్యాను. దేవుడు నన్ను స్వస్థపరచి సజీవుల లెక్కలో సాక్షిగా ఉంచాడు. దేవుని నామమునకు మహిమ కలుగును గాక. అమ్మగారికి, సంఘమునకు నా వందనములు.

**13. పాల్:** యు.పి.ఎఫ్. సంఘముద్వారా నేనెంతో ఆత్మీయంగా, భౌతికంగా ఆశీర్వదింపబడ్డాను. నాకు ఆర్థిక సమస్యలు ఉన్నాయి. లక్ష రూపాయల అప్పుకూడా ఉండెను. యు.పి.ఎఫ్. సంపూర్ణ రాత్రి ప్రార్థనలో, ఉపవాస ప్రార్థనలో ప్రార్థించుకున్నాను. దేవుడు నా యెడల కృప చూపి లక్ష రూపాయల అప్పు తీర్చివేయుటలో నాకు సహాయము చేసి నా సమస్యనుండి నన్ను విముక్తుడిని చేశాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘానికి నా వందనములు.

**14. రూఫస్:** నేను యు.పి.ఎఫ్. సంఘముద్వారా ఎంతగానో ఆశీర్వదింప బడ్డాను. దేవుని కృపనుబట్టి నా భార్యకు ఆగష్టు 2018లో యు.ఎస్.లో టీచర్ ఉద్యోగము వచ్చింది. నాకు డిపెండెంట్ వీసాకూడా పంపించారు. అయితే నేను వీసాకొరకు అప్లై చేసికొనినప్పటికీ రెండు సార్లు వీసా రిజెక్ట్ అయ్యింది. వారు అడిగిన ప్రశ్నలన్నిటికి జవాబులు చెప్పినప్పటికిని అన్ని డాక్యుమెంట్స్ సరిగా ఉన్నప్పటికిని నా వీసాకు అనుమతి లభించలేదు. అప్పుడు నేను యు.పి.ఎఫ్ ఉపవాస ప్రార్థనలో పాల్గొని ప్రార్థించాను. అమ్మగారు నా వీసా కొరకు భారంగా ప్రార్థించారు. నేను మూడవసారి విశ్వాసంతో ప్రార్థించి వీసా కొరకు అప్లై చేసినాను. 2019 మార్చి 5న ఇంటర్వ్యూ జరిగింది. అధికారుల మొదట నన్నే ఇంటార్వ్యూ చేసి వీసా ఒ.కే. చేశారు. నా కార్యము సఫలము చేసిన దేవునికి స్తోత్రములు. ప్రార్థించిన అమ్మగారికి, సంఘానికి వందనములు.

**15. మేరి, రాంనగర్:** నా కుమారుడు రాజీవ్ వివాహంకొరకు అమ్మగారు అనేకమార్లు ప్రార్థించారు. మేము సంఘ కార్యక్రమాల్లో పాల్గొనినప్పుడెల్ల ఆ విషయమై ప్రార్థిస్తూ వచ్చాము. దేవుడు ప్రార్థనలు ఆలకించి మంచి వివాహ సంబంధము అనుగ్రహించాడు. అమ్మగారు ప్రార్థించారు. యు.పి.ఎఫ్. పాస్టర్లు పాల్గొన్నారు. 5.12.2018న రాజీవ్-సుత్తిగీతంల వివాహము ఎంతో ఘనంగా జరిగింది. వివాహానంతరం అమ్మగారు సంఘములో వారిని ఆశీర్వదించి గర్భఫలంకొరకు ప్రార్థించి శుభములు పలికారు. దేవుడు మా కోడలి గర్భము తెరిచాడు. ఇప్పుడామె 3వ నెల గర్భిణి. మాకొరకు ఎంతో

భారంగా ప్రార్థించిన అమ్మగారికి, సంఘమునకు వందనములు. దేవునికి స్తోత్రములు.

**16. ఎం. అరుణ్:** నవంబర్ 2018 నుండి యు.పి.ఎఫ్.కి వస్తున్నాను. నాకొక సమస్య ఉన్నప్పుడు టి.వి.లో చూసి అమ్మగారు వాక్యము చెబుతుండగా విని ఇక్కడికి వచ్చాను. నాకు విపరీతమైన తలనొప్పి ఉండేది. ఎక్కడ చూయించుకున్నా మందులు వాడినా ఫలితం ఉండేది కాదు. దానివలన నిద్ర పోయేవాన్ని కాదు. పూర్తిగా భయం భయంగా, కాళ్లనొప్పులు బాగా ఉండేవి. ఇక ఆదివారము ఉదయం మందిరంలో ఒక మూలన కూర్చొని ప్రార్థించుకొన్నాను. నొప్పి ఎక్కువగా ఉన్నందున మధ్యలోనే లేచి వెళ్లిపోయాను. వెళ్లి పడుకున్న తర్వాత తగ్గినట్టు అనిపించింది. అప్పటినుండి ఇప్పటివరకు మరల నాకు ఏ తలనొప్పి రాలేదు. ఏ మందులు నేను వేసికోలేదు. నా జీవితంలో చాలా అద్భుతమైన కార్యం జరిగింది. మరొకటి, నేను ఎస్.ఐ., కానిస్టేబుల్ 2017 నుండి సిద్ధపడుతున్నాను. సంవత్సరము నుండి కోచింగ్ తీసికున్నాను. ఎస్.ఐ.లో నాకు 106 మార్కులు, కానిస్టేబుల్‌లో 93 మార్కులు వచ్చాయి. నేను ప్రిలిమ్స్ రెండు క్వాలిఫై అయ్యాను. తర్వాత 3 నెలలు గ్రౌండ్స్‌కు ప్రాక్టీస్‌కు వెళ్లాను. తర్వాత పోస్ట్‌పోన్ అయినవి. నేను ట్రైనింగ్ కొరకు నల్గొండ గ్రౌండ్స్‌కు వెళ్లేవాన్ని. 3.3.19న హాల్‌టికెట్ వచ్చింది. 14.03.19న నాకు ఈవెంట్స్ ఉండెను. గ్రౌండ్‌లో నేను పరుగెత్తుతుండగా చిన్న రాయి తగిలి నేను బలంగా క్రిందపడ్డాను. నా కాలు చర్మము లేచి చాలా రక్తము పోయింది. ఏమి చేయాలో అర్థంకాలేదు. రోజు నేను 10 కి.మీ. కంటిన్యువస్‌గా గ్రౌండ్‌కు వెళ్లి క్రమంగా ప్రాక్టీసు చేసేవాన్ని. అలాంటిది ఇంకా 10 రోజులున్నవి అనగా నేను క్రిందపడి బాగా దెబ్బలు తగిలినవి. నడవలేని పరిస్థితి. హాస్టల్ ఖాళీ చేసి ఇంటికి వెళ్లిపోయాను. 10 రోజుల్లో ఈవెంట్స్, ఏమీ అర్థంకావడం లేదు. బాగా ఏడుస్తున్నాను. 3 రోజులు క్రమంగా హాస్పిటల్‌కు వెళ్లాను. సంవత్సరంగా కష్టపడ్డాను. చివరికి నా జీవితమంతా పాడైందనుకున్నాను. 14.03.19న నాకు అంబర్‌పేట్‌లో ఈవెంట్స్ ఉండెను. మానాన్న ఏమైనాకానీ ఓ 10 రోజులు పర్మిషన్ అడుగుదామని మెడికల్ సర్టిఫికేట్స్ తీసికొనివచ్చాడు. కాని నేను క్రమంగా 'దేవుని వెయ్యినామములు', 'దేవుని వాగ్దానములు' చదువుతూ ప్రార్థించు కొనేవాన్ని. యు.పి.ఎఫ్.కు ఫోన్ చేసి దెబ్బతగిలిందని చెబితే వారు ప్రార్థించారు. 14.03.19న ఉదయం అంబర్‌పేట్‌లో ఈవెంట్స్ ఉన్నవి గనుక ఉదయం 3 గంటలకు ఇక్కడికి (హైదరాబాద్‌కు) వచ్చేశాము. మెడికల్ సర్టిఫికేట్స్ పెడదామని నిశ్చయించుకొన్నాము కాని నాకు ఎందుకో – మరల నాకు అవకాశము రాదుకదా, వారం లేదా 10 రోజులు సమయం ఇస్తారు కాని ఆ కొంత సమయంలో నేను విజయం సాధించలేనని భయం కలిగి, ఏమైనాకాని అని క్రొత్తనిబంధన గ్రంథము, దేవుని నామములు తీసికొని గ్రౌండ్‌లోపలికి వెళ్లాను. మెడికల్ సర్టిఫికేట్స్ వద్దు నాన్న నాకు విజయం సాధిస్తానని నమ్మకముందని చెప్పాను. కాని 10 రోజులుగా నాకు ప్రాక్టీసులేదు; చాలా నొప్పులున్నాయి, కిలోమీటర్ కూడా నడవలేకపోతున్నాను. అలాంటిది నేను ఉదయం 5 గంటలకు గ్రౌండ్‌కు వెళ్తే నన్ను 9 గంటలకు గ్రౌండ్‌లోనికి అనుమతించారు. అయితే ఆ గ్రౌండ్ ఆర్.ఎఫ్.ఐ.డి. జీరో మిల్లీ సెకండ్స్‌లో కూడా తీసేస్తారు. 170 సెకండ్ల లోపల 800 మీటర్స్ క్వాలిఫై అవ్వాలి. 2 నిమిషాల 50 సెకండ్లలో టార్గెట్ పూర్తి చేయాలి. లోపలికి సర్టిఫికేట్స్ తప్ప ఏమీ తీసికొని పోనివ్వరు కాని నేను క్రొత్త నిబంధన గ్రంథం, దేవుని వెయ్యినామముల పుస్తకం తీసికొని వెళ్లి ఉదయం 5 గంటలనుండి నా టోకెన్ వచ్చే వరకు ఉదయం 9 గంటల వరకు చదువుతూ ప్రార్థిస్తూ కూర్చున్నాను. నా సమయం వచ్చినప్పుడు నన్ను లోపలికి పంపారు. ఒకేసారి 40 మందిని వదిలారు. అందులో మొదటిరౌండ్‌లోనే ముగ్గురు, నలుగురు మంది ఆగిపోయారు. 10 రోజులు నాకు ప్రాక్టీసులేదు. బాగా నొప్పులు కాని ఆ సమయంలోనే నేను – **"నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును"** – యోహాను 14:14 గుర్తు చేసికొని ప్రార్థించుకొన్నాను. లోపలికి వెళ్లిన నాకు ఏమీ అర్థం కాలేదు. పరుగు బాగానే చేశాను. అది అయిపోయింది. 5 నిమిషాల్లో ఫలితాలు వస్తాయి క్వాలిఫై అయ్యామా? లేదా? అని, అయితే దేవుని కృపను బట్టి 40 మందిలో నేను మూడవవాడిని. 160 సెకండ్స్‌లో 800 మీటర్ల పరుగులో క్వాలిఫై అయ్యాను. బయట నాన్న చాలా టెన్షన్ పడుతున్నాడు. నేను క్వాలిఫై అయ్యానని ఫోన్‌లో చెప్పాను. తర్వాత లాంగ్ జంప్, హై జంప్ ఉంటుంది. అన్నిట్లో మెరిట్‌లో విజయం సాధించాను. నాకు ప్రాక్టీస్ లేకున్నా దేవుడు ఇంతమంచి కార్యం చేశాడు. నేను చాలా సంతోషపడ్డాను. ప్రిలిమ్స్‌లో గొప్ప విజయం అనుగ్రహించిన దేవునికే సమస్త మహిమ చెల్లిస్తున్నాను. అమ్మగారికి, సంఘానికి నా వందనములు.

**17. రాజాబాబు:** నేను 2013 నుండి యు.పి.ఎఫ్. సంఘానికి వస్తున్నాను. నాకు రెండు సంవత్సరాల లోపల రెండు ట్రాన్స్‌ఫర్స్ అయినవి. ఇప్పుడు నేను అస్సాంలో ఉన్నాను. అస్సాంకు వెళ్లేటప్పుడు అమ్మగారు ప్రార్థించారు. ఏమీ పర్వాలేదు, దేవుడు నీతో ఉంటాడని చెప్పి ధైర్యపరచారు. ఫిబ్రవరి 2019లో వారంరోజులు సెలవుపెట్టి ఓ ఫంక్షన్‌కు హాజరౌటకు హైద్రాబాద్ వచ్చాను. ఇక్కడికి వచ్చినప్పుడల్లా అమ్మగారితో ప్రార్థన చేయించుకొని బలం పొందుకొని వెళ్తాను. ఇక రెండు రోజుల్లో అస్సాం వెళ్లిపోతాననంగా రొటీన్ టెస్ట్‌లు చేయించుకొంటే టెస్ట్‌లో కొంచెం తేడా ఉండి ఆంజియోగ్రాం చేయించుకోమని చెప్పారు. నేను చాలా ఆందోళన చెందుతున్నప్పుడు అమ్మగారికి ఫోన్ చేసి ప్రార్థన కోరాను. అమ్మగారు ఏమికాదు, అన్నీ నార్మల్ వస్తాయి అని చెప్పి ప్రార్థించి వెళ్లమన్నారు. 27.02.2019న వెళ్లాను. దేవుని కృపనుబట్టి అన్ని పరీక్షల్లో నార్మల్ రిపోర్ట్ వచ్చింది. నేను చాలా దూరంలో ఒక్కన్నే ఉంటాను. కుటుంబమంతా హైద్రాబాద్‌లో ఉంటుంది. అమ్మగారు రచించిన జీవపుమాటలు, దైవిక స్వస్థత, దేవుని వెయ్యి నామములు నాకు తోడుగా ఉండి నడిపిస్తున్నాయి. అద్భుతముగా నాయెడల కృపచూపి అపాయం కొట్టివేసి నెమ్మదినిచ్చిన దేవునికి స్తోత్రములు. ప్రార్థించిన అమ్మగారికి, సంఘానికి వందనములు.

**18. శోభ గంగాధర్, రాంనగర్:** 29.12.2018న మధ్యరాత్రి నాకు గుండెలో నొప్పి వచ్చింది. నాకు అంతవరకు ఆ నొప్పి తెలియదు. సాధారణంగా ఏదైనా నొప్పి వస్తే ప్రార్థన నూనె రాసికోవడం నాకు అలవాటు. కొన్ని రోజులుగా పనిమనిషి రానందున పని నేనే చేసికొన్నందున వత్తిడికి గురైనానేమోనని ప్రార్థననూనె రాసికొన్నప్పుడు నొప్పి తగ్గిపోయింది. 30.12.18న ఆదివారం ఉదయం లేచి తయారై ఆరాధనకు వచ్చేశాను తిరిగి ఇంటికి 10–20 అడుగుల దూరంలో ఉండగా మళ్లీ నొప్పి వచ్చింది. అడుగుముందుకు వేయలేక 'యేసయ్య, నన్ను ఇంటి వరకు నడిపించు' అని ప్రార్థించి ఇంట్లోకి వెళ్లి అల్పాహారం తీసికొని ఏదో మాత్ర వేసికొని హాస్పిటల్‌కు వెళ్లి ఈ.సి.జి. చేయిస్తే ఏదో తేడా వస్తుందని కార్డియాలజిస్ట్‌కు వ్రాశారు. అక్కడికి వెళ్తే వాళ్లు ఆడ్మిట్ వ్రాశారు. సెకండ్, థర్డ్ ఒపీనియన్‌కు వెళ్లినా రిపోర్ట్ అలాగే వచ్చింది. నన్ను వెంటనే ఐ.సి.యు.లో వేశారు. ఆ సమయంలో నాకు తెలిసిన వాళ్లు ఐదారుగురు ఒక్కరోజులో కొన్ని గంటల్లోనే చనిపోయారు. నాకు చెబితే నేను భయపడుతానేమోనని నాకు చెప్పలేదు. నేను "జీవపుమాటలు", "దేవుని వెయ్యినామములు" పుస్తకములు చదువుతూ ధైర్యం పొందుతున్నాను. అబ్జర్వేషన్‌లో ఉంచి 4.01.2019న ఆంజియోగ్రాం చేశారు. మా అమ్మ మందిరమునుండి **'నా ఆత్మ మీమధ్య ఉన్నది గనుక మీరు భయపడకుడి'**

అను వాగ్దానము తెచ్చి ఇచ్చింది. దాని ద్వారా ధైర్యపరచ బడ్డాను. 5.1.19న స్టంట్ వేశారు. స్టెంట్ వేసేటప్పుడు కూడా 99% బ్లాక్ అన్నారు. వారి మాటవిని ఒక్కక్షణం ప్రార్థించుకున్నాను. చేతికి చూస్తే రాలేదు. కాలిదగ్గర ప్రయత్నించి స్టెంట్ వేశారు. స్టెంట్ వేయడం పూర్తి అయ్యింది. ఆ సమయంలో మావారి స్నేహితులు, మాకు తెలిసినవాళ్లు చాలామంది చనిపోయారు. కాని దేవుడు నన్ను బ్రతికించాడు. స్టెంట్ వేయకముందు ప్రసంగంలో ఒకరోజు అమ్మగారు **'దయచేసి నీ మహిమను నాకు చూపుము.'** - నిర్గమకాం. 33:18 అని ప్రార్థించాలని చెప్పారు. అప్పటి నుండి నేను - నీ మహిమను నా ప్రాణాత్మ దేహములపట్ల చూపు అని శరీర అలసట, ఇంటిపనులు పూర్తికావాలని, మందిరానికి సకాలంలో రావాలని ప్రార్థించుకొనేదాన్ని. కాని దేవుడు నిజంగానే నా ప్రాణత్మదేహములను కాపాడి సజీవుల లెక్కలో మంచి ఆరోగ్యంతో సంఘము ఎదుట సాక్షిగా ఉంచాడు. దేవునికి స్తోత్రము. ప్రార్థించిన అమ్మగారికి, సంఘమునకు వందనములు.

**19. పాల్ విశ్వాస్:** కొన్ని నెలల క్రితం అమ్మగారితో ప్రార్థన చేయించు కొనుటను నేను నా భార్య అమ్మగారి దగ్గరకు వెళ్లాము. మా అమ్మాయి యు.ఎస్.లో ఉన్నది. అమ్మాయికి, అల్లునికి వీసా అప్రువల్ గురించి వాళ్లు చాలా టెన్షన్ పడుతున్నప్పుడు మాకు చాలా బాధనిపించి అమ్మగారితో చెప్పి ప్రార్థన చేయించుకొన్నాము. అమ్మాయి వెళ్లి సంవత్సరంకూడా కాలేదు. అయితే వీసా అప్రువల్ కాదేమో, నేను ఇండియాకు వచ్చేయాల్సి ఉంటుందని అమ్మాయి ఫోన్ చేసింది. యు.పి.ఎఫ్. సంఘములో ఆత్మీయతల్లి ప్రార్థన చేశారంటే జవాబువచ్చి తీరుతుందని ఆమెకు చెప్పాము అనుకోకుండా 10 రోజుల్లో శుభవార్త చెప్పింది - డాడీ మా ఇద్దరికీకూడా వీసా వచ్చింది, చాలా మందిది రిజక్ట్ అయ్యింది అని. మేమెంతో సంతోషించాము. ప్రార్థనయొక్క శక్తి అటువంటిది; ప్రార్థన చేసిన తల్లి అటువంటి శక్తివంతమైన దైవజనురాలని చెప్పాము. రెండవది. ఓ రాత్రి నా ఎడమకాలు విపరీతంగా నొప్పిగా ఉండి రాత్రంతా నిద్రపట్టలేదు. నా భార్యతో చెబితే - నిద్ర పట్టకపోతే లేచి ప్రార్థన చేసికోమని దేవుడు చెప్పినట్టు లెక్క అని అనింది. కాని నేను అర్ధరాత్రి ఒంటిగంటవరకు ప్రార్థనలోనే ఉన్నాను. అయితే జరిగిన విషయం ఏమిటంటే ఆరోజు, ఆముందు రోజు అమ్మాయి ఉండే చోట చాలా మంది పడి పోయారట; మెడ, చేతులు ఫ్రాక్చర్ అయిందట. మా అమ్మాయి డాడీ అందరికీ అలా అయ్యింది కానీ నాకు ఏమీ కాలేదు, అది దేవుని కృప అని చెప్పింది. అందునుబట్టి ప్రభువును మేము స్తుతించాము. అది దేవుడు చేసిన ఉపకారము. 11.11.2018న అమ్మగారు మాకు పరిశుద్ధ గ్రంథములను బహుకరించి దేవుని సేవచేయాలని చెప్పారు. ఆరోజునుండి నేను బైబిల్ చదువుతుంటే నిజంగా నా ధ్యానం మారిపోయింది. నా మనస్సు, ఆలోచన, ధ్యాస అంత కూడా 'ఎందుకు నేను పరిచర్య చేయకూడదు' అనే దృక్పదంతో వాక్యం చదువుతూ ధ్యానిస్తున్నప్పుడు ఎంతో సంతోషముగా ఉంది. యు.పి.ఎఫ్. పరిచర్యలోనికి వచ్చాక నా ప్రార్థన విధానం మారింది. నాకు ప్రార్థన శక్తి దొరికింది; ప్రార్థనకు బహుమానం, విలువ ఏమిటనేది తెలిసింది. స్తుతిప్రార్థన నేర్చుకొన్నాను. ఇక్కడకు వచ్చాక దేవుని మందిరంలో ఎన్నో విషయాలు నేర్చుకొన్నాను. ఆత్మలో బలపడుతున్నాను. మేము విశ్వాసంలో స్థిరపరచ బడుతున్నాం. ప్రతి ఆదివారం మేము నేర్చుకొన్నవాక్యము అనుదినం మమ్మును బలపరుస్తుంది. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘానికి వందనములు.

## యు.పి.ఎఫ్. ఇతర సేవా కార్యక్రమాలు

- ప్రతి రోజు **"ఉదయకాల ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు
- ప్రతి ఆదివారము **"ప్రభాత ఆరాధన"** ఉదయము 6.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు.
  స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్, హైదరాబాద్ - 20.
- ప్రతి ఆదివారము **"ఇంగ్లీషు ఆరాధన"** సాయంత్రం 4.00గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు మరియు **"తెలుగు ఆరాధన"** సాయంత్రం 6.00గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
  స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్ - 500 044.
- ప్రతి ఆదివారము "సండే స్కూల్" ఉ॥ 7.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు. మరియు సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు (స్థలము : యు.పి.ఎఫ్. విలాసములో)
- ప్రతి సోమవారము "మెన్స్ ప్రేయర్ ఫెలోషిప్" సాయంత్రం 6.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు.
- ప్రతి సోమవారము **"తల్లుల సహవాసము"** సా॥ 6 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
- ప్రతి మంగళవారము "ప్రార్థన కూడిక" ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1.00 గంట వరకు.
- ప్రతి బుధవారము "క్వయర్ ప్రాక్టీస్" సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 9.00 గం॥ల వరకు.
- ప్రతి గురువారము "బైబిలుస్టడి" సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు
- ప్రతి శుక్రవారము **"ఉపవాస ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ వరకు మరియు ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు మరియు సా॥ 5.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు. **రోగులకొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడును.**
- ప్రతి శనివారము **"వృద్ధుల సహవాసము"** ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు. **"యౌవనస్థుల సహవాసము"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
- ప్రతి నెల మొదటి శనివారము **"సేవకురాండ్ర సదస్సు"** ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు.యు.పి.ఎఫ్. రాంనగర్‌లో
- ప్రతి నెల రెండవ గురు, శుక్ర, శనివారము మూడు రోజులు **"ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు, ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు, సా॥ 5 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో జరుగును.
- ప్రతి నెల ఆఖరి బుధవారము "సంపూర్ణ రాత్రి పార్థన" రాత్రి 9.00 గం॥ల నుండి ఉ॥ 5.00 గం॥ల వరకు
  **స్థలము: సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్.**
- అవసరతల చొప్పున **గృహ కూడికలు, గృహ సందర్శనములు, రోగులకొరకు** ప్రార్థనలు జరుపబడును.

# పుస్తకములు & సి.డి. పరిచర్య

జాయ్ చెరియన్ గారు ప్రసంగించిన ప్రసంగములు సి.డి. రూపములో మీకు అందుబాటులో ఉన్నవి. యు.పి.ఎఫ్. ఆఫీసులో మీకు లభ్యమగును.

పోస్టుద్వారా పుస్తకములు కావలసినవారు పుస్తకాల వెలతోపాటు పోస్టల్ ఛార్జీ అదనంగా యం.ఓ. ద్వారా పంపగలరు.

| | |
|---|---|
| **దేవుని వెయ్యి ఆదేశములు (1-300) (సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **నా ప్రాణ ప్రియుడు (వి.సి.డి. & సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **నూతన సంవత్సర తీర్మాణములు (వి.సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **క్రిస్మస్ వేడుకలు (డి.వి.డి.)** | **వెల రూ. 30/-** |
| **కాపరి లక్షణములు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **తల్లులకు హెచ్చరికలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **విశ్వాసి యాత్ర కీర్తనలు (MP3)** | **వెల రూ. 40/-** |
| **దేవుడు కోరునది (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **దేవుని వెయ్యి నామములు (MP3)** | **వెల రూ. 40/-** |
| **నిన్ను విడువను నిన్ను ఎడబాయను (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **నూతన సంవత్సరము - దిద్దుబాటు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **శుభకరమైన ఆనవాలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **సిలువ ధ్యాన కీర్తనలు (MP3)** | **వెల రూ. 40/-** |
| **నన్నాశ్రయించుడి, నన్నాశ్రయించినయెడల మీరు బ్రతుకుదురు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **సంఘ పరిచర్యలో స్త్రీలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **మీరు లోకమునకు వెలుగైయున్నారు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **క్రొత్త మనస్సు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **పరలోక రాజ్యముయొక్క తాళపుచెవులు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **బలిపీఠంమీద నిత్యం అగ్ని మండుచుండవలెను... (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ప్రభువా! నాకు సహాయము చేయుము (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ఆయన సమస్తమును మనకు అనుగ్రహించును (సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ఈ నది ఎక్కడ పారును... (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **పక్షిరాజు విశ్వాసి (వి.సి.డి.)** | **వెల రూ. 50/-** |
| **స్త్రీలు మౌనముగా ఉండవలెనా? 1 & 2 (వి.సి.డి.)** | **వెల రూ. 50/-** |
| **ఇది మొదలుకొని నేను మిమ్మును ఆశీర్వదించెదను. (డి.వి.డి.)** | **వెల రూ. 50/-** |
| **హృదయపరీక్ష (MP3)** | **వెల రూ. 60/-** |
| **సంగీతముతో కూడిన 1000 దేవుని నామములు (సి.డి.)** | **వెల రూ. 100/-** |
| **సంగీతముతో కూడిన 1000 దేవుని వాగ్దానములు (సి.డి.)** | **వెల రూ. 100/-** |

**<u>ఈ క్రింది పుస్తకములు కావలసినవారు మా చిరునామాను సంప్రదించండి :</u>**

| | |
|---|---|
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - I** 1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - II** 101-200 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - III** 201-300 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - IV** 301-400 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - V** 401-500 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VI** 501-600 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VII** 601-700 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VIII** 701-800 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - IX** 801-900 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - X** 901-1000 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి వాగ్దానములు" - Vol - I** 1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి ఆదేశములు" - Vol - I** 1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి ఆదేశములు" - Vol - II** 101-200 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"హృదయ పరీక్ష"** 40 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 150/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - I** | **వెల రూ. 100/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - II** | **వెల రూ. 100/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - III** | **వెల రూ. 100/-** |
| **"విశ్వాసి యాత్ర కీర్తనలు"** (1000 పాటలు) | **వెల రూ. 150/-** |
| **"జీవపు మాటలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"దైవిక స్వస్థత" పుస్తకము** (తెలుగు మరియు ఇంగ్లీషు) | **వెల రూ. 20/-** |
| **"నన్ను మలిచిన నా దేవుడు"**జాయ్ చెరియన్‌గారి అనుభవసాక్ష్యము(తెలుగు) | **వెల రూ.20/-** |
| **"పక్షిరాజు" పుస్తకము** (తెలుగు మరియు ఇంగ్లీషు) | **వెల రూ. 20/-** |
| **"రహస్య పాపములు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"అమ్మ మాటలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"మండుచున్న కాగడ" పుస్తకము** (దేవుని పరిచర్యలో స్త్రీలు)(తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"తల్లి ఒప్పుకోలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"వెయ్యి నామములు" పుస్తకము** (ఇంగ్లీషు, తెలుగు &హింది) | **వెల రూ. 20/-** |
| **"వెయ్యి వాగ్దానములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"వెయ్యి ఆదేశములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"నూతర సంవత్సర క్యాలెండరు"** (తెలుగు మరియు ఇంగ్లీషు) | **వెల రూ. 60/-** |

**"నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును." - యోహాను 14:14**

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF) నిర్వహించు**

## సంపూర్ణ రాత్రి ప్రార్థన

**అందరికీ ఆహ్వానము**

**తేది : 29 మే 2019 (బుధవారం)**

**సమయము : రా॥ 9 గం॥ల నుండి ఉ॥ 5 గం॥ల వరకు**

**స్థలము : సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, క్లాక్ టవర్ దగ్గర, సికింద్రాబాద్.**

RNI. No. APTEL 2007/24270



**మీకు మీ సెల్‌లో ప్రతి రోజు దేవుని వాక్యము కావలెనా?**

ప్రతి రోజు దేవుని వాగ్దానము SMS మీ సెల్‌ఫోన్‌లో పొందాలంటే ఈ ఫారమ్ పూర్తి చేసి ఈ దిగువ నున్న అడ్రస్ కు పంపండి. ఒక్క ఫారమ్ ఒక్క నెంబర్‌కే పరిమితం.

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**

**UNITED PEOPLE'S FELLOWSHIP (UPF)**

# 1-9-52/E/3, Ramnagar, Hyderabad - 500 020. Phone : **27624030/1**

Name / పేరు : ______________________

Address / చిరునామా : ______________________

______________________

______________________ PIN : ______

Your Church Name / మీ సంఘము పేరు : ______________________

Mobile Number for SMS subscription / SMS సభ్యత్వం కొరకు సెల్ నంబర్

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

Date : ............................................. Signature

## ప్రకటన

ప్రార్థించండి! | పాల్గొనండి!

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**

**1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్ - 20.**

**ఫోన్ : 040-27624030/31, 29704032**

**ప్రతి ఆదివారము**

**ఉదయకాల ఆరాధన**

**ఉ॥ 6 గం॥ల నుండి 9 గం॥ల వరకు**

స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో

మరియు

**సాయంకాల ఆరాధనలు**

**ఇంగ్లీష్ : సా॥ 4 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు**

**తెలుగు: సా॥ 6 గం॥ల నుండి రాత్రి గం॥ 8-30 ని॥ల వరకు**

స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్,
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్ - 500 044. తెలంగాణ.

**అందరికీ ఆహ్వానము** - జాయ్ చెరియన్

**యు.పి.ఎఫ్. ఆధ్యాత్మిక టి.వి. కార్యక్రమము**

## "జీవపు మాటలు"

**కల్వరి** ఛానెల్‌లో

**ప్రతి రోజు ఉ॥ 5.30 గం॥లకు మరియు ఉ॥ 10.00 గం॥లకు**

**రక్షణ** ఛానెల్‌లో

**ప్రతి రోజు ఉ॥ 6.00 గం॥లకు**

**శుభవార్త** ఛానెల్‌లో

**ప్రతి రోజు సోమ నుండి శుక్రవారము వరకు ఉ॥ 8.00 గం॥లకు**

**ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు**

**ప్రతి శనివారము మ॥ 12.00 గం॥లకు**

**గాస్పెల్** ఛానెల్‌లో

**ప్రతి రోజు ఉ॥ 10.30 ని॥లకు మరియు రా॥ 7.00 గం॥లకు**

**ఆరాధన** ఛానెల్‌లో

**ప్రతి రోజు మ॥ 2.00 గం॥లకు**

జాయ్ చెరియన్ గారు దైవ వర్తమానమును అందించెదరు. వీక్షించి, దైవాశీర్వాదము పొందండి. ఈ కార్యక్రమము కొనసాగించుటకు ప్రార్థించండి, సహకరించండి.

ప్రభు సేవలో
- జాయ్ చెరియన్

మా చిరునామా :

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**

**# 1-9-52/E/3, రాంనగర్ ఈ-సేవ కు ఎదురుగా ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి, మూడవ కుడి మలుపు, రాంనగర్, హైదరాబాద్ -20.**

**ఫోన్ : 040-27624030 / 31, 29704032**

***VISIT US AT :***

***Email : joycherian@hotmail.com,***

**www. unitedpeoplesfellowship.org**

ఆడియో ద్వారా ప్రసంగాలు వినాలన్నా, దేవుని వెయ్యినామముల ప్రసంగములు మీరు ఇంగ్లీషు భాషలో చదువవలెనన్నా, మా వెబ్‌సైట్‌ను దర్శించండి

**www.unitedpeoplesfellowship.org**

**Owned, Edited, Printed & Published by : JOY CHERIAN, United People's Fellowship,**
**# 1-9-52/E/3, Opp. Ramnagar e-seva Gowtham High School Lane, Third Right Turn,**
**Ramnagar, Hyderabad - 500 020, (T.S.), INDIA. Ph : 040-27624030, 27624031**
Printed at : Sandhya Printing Works, # 1-7-1002/7/4/8, Ramnagar 'X' Road, Hyderabad - 500 020. Ph : 27619862

This document was created with the Win2PDF “print to PDF” printer available at
http://www.win2pdf.com

This version of Win2PDF 10 is for evaluation and non-commercial use only.

This page will not be added after purchasing Win2PDF.

http://www.win2pdf.com/purchase/